# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్: సంపుటి : 01, సంచిక : 182, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 11 - సెప్టెంబర్ - 2024

### నోరెళ్ల బెడుతారు,,! : మరో రికార్డు
## సృష్టించబోతున్న ఎలన్ మస్క్..



న్యూఢిల్లీ : స్పేస్ ఎక్స్, టెస్లాతో ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా రికార్డులు సృష్టించిన ఎలన్ మస్క్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ క్రమంలోనే ఆయన ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా కూడా ఆయన వార్తల్లో నిలుస్తున్నారు. అదేమంటే.. మరో రికార్డును తన ఖాతాలోకి వేసుకోబుతున్నారు. ప్రపంచలోనే తొలి ట్రిలియనీర్ గా నిలవనున్నారు. 2027 నాటికి ఆయన ట్రిలియన్ డాలర్లు మిగతా..2లో

### సుఖోయ్ ఇంజిన్‌ల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం..
## ఒప్పందంపై సంతకం



న్యూఢిల్లీ : దేశ రక్షణ శక్తిని బలపరిచేందుకు నిరంతరం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రక్షణ మంత్రిత్వ శాఖ, హెచ్ఏఎల్ సీనియర్ అధికారులు సోమవారం ఒప్పందంపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ సెక్రటరీ, ఎయిర్ ఫోర్స్ చీఫ్ పాల్గొన్నారు.అయితే, ఈ ఏరో ఇంజిన్లను హేచ్ఏఎల్ యొక్క మిగతా..2లో

### ఆయనకు కొంచెం తిక్కుంది.. ఆ తిక్కకు లెక్కలేదు.
## ప్రపంచానికి షాక్ ఇచ్చిన నార్త్ కొరియా



న్యూఢిల్లీ : నాకొంచెం తిక్కుంది.. ఆ తిక్కకు లెక్కుంది.. ఇది హీరోల డైలాగ్.. కానీ ఆయన వెర్షన్ వేరే.. ఆయనకు కొంచెం తిక్కుంది.. ఆ తిక్కకు లెక్కలేదు. అవును మరి ఆయన రూటే సపరేటు.. ఆవతలి వ్యక్తి ఎంతటి పెద్దైనా సరే.. ఈ తిక్కలోడి జోలికి వస్తే చెడుగుడు ఆడేస్తాడు. ఇక ఉరిశిక్షలు అక్కడ షరా మాములే.. మిగతా..2లో

## ప్రకాశం బ్యారేజీ బోట్ల కేసులో ఇద్దరి అరెస్ట్ - టీడీపీ, వైసీపీ పరస్పర విమర్శలు



2లో

విజయవాడ : ప్రకాశం బ్యారేజీని బోట్లు ఢీకొట్టిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసు దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు...ఇద్దరిని అరెస్టు చేశారు. ఇటీవల కృష్ణా నదికి భారీగా వరద నీరు వచ్చింది. వరదల సమయంలో

# ఏలేరుకు వరద ముప్పు



- కలెక్టర్, అధికారులు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలి
- పవన్ కళ్యాణ్ ఆదేశాలు
- విద్యుత్ అధికారులు సెలవులు పెట్టొద్దు
- గొల్లప్రోలులోని జగనన్న కాలనీలను సందర్శన
- ముఖ్యమంత్రి నేతృత్వంలో సమష్టిగా పని చేశాం
- ఆక్రమణలపై చర్చించి పరిష్కారం మేలు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గం పిఠాపురంలో పర్యటించారు. ఏలేరు రిజర్వాయర్ కు వరదపై కలెక్టర్, అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఏలేరుకు వస్తున్న వరదతో అప్రమత్తమై, ముంపు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు.

కాకినాడ :ఏలేరు రిజర్వాయర్‌కు వరద ప్రవాహం పెరుగుతోందని, జిల్లా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఏలేరుకు వస్తున్న వరదతో అప్రమత్తమై, ముంపు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలైన పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలులోని జగనన్న కాలనీలను పవన్ కళ్యాణ్ సందర్శించిన అనంతరం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్మీ సిబ్బంది, ఎస్‌డీఆర్ఎఫ్‌తో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలకు అందుబాటులో ఉండడాలన్నారు.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనకు వస్తున్నారని పంచాయతీరాజ్ డైరెక్టర్ కృష్ణతేజ ఆదివారం రాత్రి కాకినాడ జిల్లాలో ఏలేరు రిజర్వాయర్ ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ఏలేరు రిజర్వాయర్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ప్రవాహంపై పవన్ కళ్యా ఆరా తీశారు. రిజర్వాయర్ ప్రస్తుత పరిస్థితి, ముంపు ప్రాంతాల్లో తీసుకున్న చర్యలను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కు వివరించారు. నేటి రాత్రికి ఏలేరు రిజర్వాయర్ వరద మరింత మిగతా..2లో

## భారీ ఆఫర్.. ఎలక్ట్రానిక్ వస్తువులకు ఉచితంగా సర్వీస్ సేవలు..




- పైగా స్పేర్ పార్టులపై 50% డిస్కౌంట్ కూడా..
- ఎల్జీ సంస్థ కూడా వరద బాధితులకు సాయం



2లో

## బుడమేరుకు మళ్లీ వరద.. ఆ ప్రాంతాలకు మళ్లీ ముంపు ముప్పు

7 అడుగుల ఎత్తున ప్రవాహం వచ్చే ఛాన్స్

# పెరిగిన గోదావరి..

- రాష్ట్రంలో నేడు, మోస్తరు వానలు
- భద్రాద్రి జిల్లాలో కుండపోత..
- వరద బాధిత కుటుంబాలకు 16,500: పొంగులేటి
- రేపు తెలంగాణకు కేంద్ర బృందం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- పొంగిన వాగులు, వంకలు
- చెరువులో పడి ఒకరి మృతి
- పెరిగిన గోదావరి నీటిమట్టం
- నేడు, రేపు మోస్తరు వర్షాలు




భద్రాద్రి జిల్లా: భద్రాద్రి జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎడతెరిపిలేని భారీ వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలు మండలాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. అక్కడక్కడ పంటలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్ద గొల్లగూడెంలో చింతలచెరువులో ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి పడి మృతి చెందాడు. అశ్వారావుపేటలో 8 సెం.మీ., టేకులపల్లిలో 4.6, ఇల్లందులో 4.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. జూలూరుపాడు మండలంలో గుండెపుడిలోని చెరువు కట్ట కోతకు గురైంది. అధికార యంత్రాంగం మరమ్మతులు చేపట్టింది. గోధుమవాగు పొంగి ప్రవహించడంతో పెనుబల్లి వద్ద వంతెనపైకి నీరు రావటంతో రాకపోకలను నిలిపేశారు.

చర్ల మండలం తాలిపేరు నుంచి 24 గేట్లు ఎత్తి 1.30 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరగడంతో 2 గేట్లు ఎత్తి 11 వేల క్యూసెక్కుల నీటిని వదిలారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా మిగతా..2లో

### చంద్రబాబు ప్రభుత్వం వీఆర్వోపై
## క్రమ-శిక్షణా చర్యలు



2లో

వరద బాధితుడిపై చెయ్యి చేసుకున్న వీఆర్వో

నన్నే ప్రశ్నిస్తావా అంటూ మహిళా వీఆర్వో వీరంగం

వీఆర్వో జయలక్ష్మీని విధుల నుంచి సస్పెండ్

# మోదీపై నాకేం ద్వేషం లేదు..

- టెక్సాస్ యూనివర్సిటీ విద్యార్థులు, ఎన్ఆర్ఐలతో ఎంపీ భేటీ
- ఆయన ఆలోచనా విధానం వేరు, తనది వేరని వివరణ
- మోదీతో విభేదిస్తా తప్ప ఆయనంటే ద్వేషం లేదన్న కాంగ్రెస్ అగ్రనేత



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ అంటే తనకేమీ ద్వేషం లేదని కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆయన ఆలోచనా విధానాన్ని విభేదిస్తాను తప్ప ఆయనను ద్వేషించడంలేదని వివరణ ఇచ్చారు. ఈమేరకు అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ ఆలోచనలు వేరు, తన ఆలోచనా విధానం వేరని రాహుల్ చెప్పారు. వాస్తవానికి కొన్ని విషయాల్లో ఆయన పట్ల తనకు సానుభూతి ఉందని అన్నారు. వినడానికి ఇది మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు కానీ నిజం ఇదేనని, తనకు మోదీ అంటే ద్వేషం లేదని విద్యార్థులతో చెప్పారు. మోదీ వర్సెస్ రాహుల్ అంటూ పోల్చడం వంటి వాటితో ఎలాంటి ఉపయోగం ఉండదనేది తన అభిప్రాయమని రాహుల్ గాంధీ చెప్పారు. కాగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మూడు రోజుల పర్యటన కోసం అమెరికాకు వెళ్లారు. ఇందులో భాగంగా ఆదివారం డల్లాస్ లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ లో విద్యార్థులు, స్థానిక భారత సంతతి అమెరికన్లతో సమావేశమయ్యారు.

## కోల్‌కతా రేప్ కేసు విచారణలో న్యాయవాదికి సీజేఐ హెచ్చరిక



కోల్‌కతా :కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం కేసు విచారణ సందర్భంగా తక్కువ స్వరంతో మాట్లాడాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్ ఒక న్యాయవాదిని హెచ్చరించారు. సీజేఐ చంద్రచూడ్, న్యాయమూర్తులు మనోజ్ మిశ్రా, జేబీ పార్దీవాలాతో కూడిన ధర్మాసనం సోమవారం కోల్‌కతా హత్యాచార ఘటనపై విచారణ జరిపింది.పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ సందర్భంగా వాదించారు. నేరానికి సంబంధించిన నిరసనల్లో రాళ్లు రువ్విన వీడియోలు, ఫోటోలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. సిబల్ వంటి సీనియర్ న్యాయవాది కోర్టులో ఎలా ఈ ఆరోపణ చేస్తారని బీజేపీకి అనుబంధంగా ఉన్న న్యాయవాది కౌస్తవ్ బాగ్చీ ప్రశ్నించారు.దీనిపై సీజేఐ డీవై చంద్రచూడ్ స్పందించారు. 'మీరు కోర్టు వెలుపల గ్యాలరీని ఉద్దేశించి ప్రసంగించడానికి ప్రయత్నిస్తున్నారా? మిగతా..2లో

# పెంట్లవెల్లిలో జీరోమాఫీ..

## సీఎం బూటకపు మాటలకు ఇదే సజీవ సాక్ష్యం.

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: రుణమాఫీ పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్న ముఖ్యమంత్రి మాటలు బూటకమని చెప్పడానికి సజీవ సాక్ష్యం.. నాగర్‌కర్నూల్ జిల్లాలోని పెంట్లవల్లి గ్రామమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామంలోని 499 మంది రైతుల్లో ఒక్కరంటే ఒక్కరికీ రుణమాఫీ కాకపోవడం పచ్చి మోసం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. డిసెంబర్ నుంచి ఆగస్టు 15 దాకా డెడ్‌లైన్లు పెట్టిన సీఎం నేటికీ వీరికి రుణమాఫీ ఎందుకు కాలేదో సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పావు శాతం కూడా మాఫీ చేయకుండా వంద శాతం అయిపోయినట్టు ఫోజులు కొట్టిన ముఖ్యమంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. ఇకనైనా వెంటనే పెంట్లవెల్లి రైతుల గోడు తీర్చాలని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి సింగిల్ విండోలో 499 మంది రైతులు రుణాలు తీసుకుంటే ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు. మూడు విడతల్లో ఒక్క రైతుకు కూడా మాఫీ కాకపోవడంతో వారు ఆవేదన చెందారు. వినతులిచ్చినా, కార్యాలయం చుట్టూ తిరిగినా నెల రోజులుగా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో పీఏసీఎస్ ముందు సోమవారం రైతులు ధర్నాకు దిగారు.

## నోరెళ్ల బెడుతారు,,! : మరో రికార్డు

# సృష్టించబోతున్న ఎలన్ మస్క్..

మొదటి పేజి తరువాయి

కలిగిన వ్యక్తిగా ఎలన్ మస్క్ రికార్డుల్లోకి ఎక్కనున్నట్లు ఇన్ ఫార్మా కనెక్ట్ అకాడమీ పేర్కొన్నది. ప్రతి ఏడాది మస్క్ ఆదాయం పెరుగుతున్న గణాంకాల ఆధారంగా ఈ అంచనా వేశారు. మస్క్ వార్షిక సంపద వృద్ధి సుమారు 109.88గా ఉన్నట్లు భావిస్తున్నారు. సోషల్ మీడియా వేదికైనటువంటి ఎక్స్ ప్లాట్ పామ్ యజమాని అయినటువంటి మస్క్ ప్రస్తుతం 237 బిలియన్ల డాలర్లతో ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా మొదటి స్థానంలో నిలిచారు. ఇప్పటివరకు ఎలన్ మస్క్.. ఆరు కంపెనీలకు ఫౌండర్ గా ఉన్న విషయం తెలిసిందే. ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ అయినటువంటి టెస్లా, స్పేస్ ఎక్స్ దీంట్లో ఉన్నాయి. టెస్లా కంపెనీ మార్కెట్ విలువ 669.28 బిలియన్ డాలర్లుగా ఉంది. ఆ కంపెనీ విలువ ట్రిలియన్ డాలర్లకు వచ్చే ఏడాది చేరే అవకాశాలు భారీగా ఉన్నాయి.ప్రపంచ సంపన్నులల్లో ట్రిలియనీర్లు కాబోతున్న ఇతర వ్యాపారవేత్తలను కూడా అంచనా వేశారు. ట్రిలియనీరు క్లబ్ లో చేరనున్న వారిలో భారతీయ వ్యాపారి గౌతమ్ అదానీ సైతం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ జాబితాలో ఎన్విడియా సీఈఓ జెన్ సెన్ హువాంగ్, ఇండోనేషియా మ్యాగ్నెట్ ప్రజోగో పంగెస్ట్ కూడా ఉన్నారు. 2028 వరకు ఈ ముగ్గురు ట్రిలియనీర్లు అయ్యే అవకాశం ఉన్నట్లు ఇన్ ఫార్మా కనెక్ట్ అంచనా వేసింది. ఫ్రెంచ్ వ్యాపారవేత్త, లూయిస్ ఓనర్ బెర్నార్డ్ అర్నాల్ట్ 2030 వరకు ట్రిలియనీరు అయ్యే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.2012లో ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో ఎలన్ మస్క్ తొలిసారిగా కనిపించారు. అప్పుడు ఆయన ఆస్తి 2 బిలియన్ల డాలర్లు. అయితే, 2021లో తొలిసారి ఆయన ప్రపంచ కుబేరుల్లో బేజోస్ ను వెనక్కి నెట్టి ఫస్ట్ ప్లేస్ లో నిలిచాడు. 2022 డిసెంబర్ లో ఆయన కొన్నాళ్లు ఆ స్థానాన్ని కోల్పోయారు. మళ్లీ ఆర్నెళ్ల తరువాత ఫస్ట్ ప్లేస్ ఆక్రమించుకున్న విషయం తెలిసిందే.

## సుఖోయ్ ఇంజిన్‌ల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం..

# ఒప్పందంపై సంతకం

మొదటి పేజి తరువాయి

కోరాపుట్ డివిజన్ లో తయారు చేస్తున్నారు. అందులో భాగంగా రక్షణ శాఖ రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. అందులో భాగంగా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) నుంచి సుఖోయ్ -30 విమానాలకు సంబంధించిన 240 ఏఎల్-31 ఎఫ్ పీ ఏరో ఇంజిన్ ల కొనుగోలుకు రూ. 26 వేల కోట్లతో తాజాగా ఒప్పందం కుదిరింది. సుఖోయ్ -30 విమానాల ఫ్లీట్ కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్వహించడానికి ఇవి వైమానికి దళ అవసరాలను తీర్చగలవని అధికారులు భావిస్తున్నారు. కాగా, ఈ ఒప్పందం ప్రకారం.. హేచ్ఏఎల్ సంవత్సరానికి 30 ఏరో ఇంజిన్లను సరఫరా చేస్తున్నది. ఈ విధంగా మొత్తం 240 ఇంజిన్ల సరఫరా వచ్చే 8 ఏళ్లలో పూర్తవ్వనున్నది. తద్వారా దేశ రక్షణ బలానికి ఈ ఒప్పందం కొత్త పుంతలు తొక్కుతుందడనంలో ఎటువంటి సందేహం లేదనే చెప్పాలి.ఇదిలా ఉంటే.. ఈ ఇంజిన్లు 54 శాతం కంటే ఎక్కువ స్వదేశీ కంటెంట్ ను కలిగి ఉంటాయి. వీటిని.. హెచ్ఏఎల్ లోని కోరాపుట్ డివిజన్ లో తయారు చేయనున్నారు. ఎస్యు-30 మార్క్ 1 అనేది భారత వైమానికి దళానికి చెందిన అత్యంత శక్తివంతమైన, వ్యూహాత్మకమైనటువంటి విమానాలల్లో ఇది ఒకటి. హేచ్ఏఎల్ ద్వారా ఈ ఏరో-ఇంజిన్ల సరఫరా భారత వైమానిక దళం యొక్క నిర్వహణ అవసరాలను తీర్చనున్నది. దీంతో, వారు తమ నిరంతర కార్యకలాపాలను కొనసాగించగలుగుతారు. అదేవిధంగా దేశ రక్షణ సంసిద్ధతను పటిష్టం చేసే వీలు ఉండనున్నది.

## ప్రకాశం బ్యారేజీ బోట్ల కేసులో ఇద్దరి అరెస్ట్

# - టీడీపీ, వైసీపీ పరస్పర విమర్శలు

మొదటి పేజి తరువాయి

నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టాయి. ఈ బోట్లలో మూడు కుక్కలగడ్డ ఉషాద్రికి చెందినవిగా పోలీసులు గుర్తించారు. ఉషాద్రితోపాటు, సూరాయపాలెంకు చెందిన కోమటి రెడ్డి రామ్మోహన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరినీ విజయవాడ కోర్టులో హాజరుపరచనున్నారు.సెప్టెంబర్ 1న ప్రకాశం బ్యారేజీ కౌంటర్ వెయిట్లను నాలుగు పడవలు ఢీ కొట్టాయి. ఈ పడవలకు ఓ పార్టీ రంగులు వేసి ఉండడంతో అప్పట్లో అనుమానాలు వ్యక్తం అయ్యాయి. బోట్లు ఢీకొట్టడంతో...67, 69, 70 గేట్ల వద్ద సుమారు 17 టన్నుల కౌంటర్ వెయిట్లు ధ్వంసం అయ్యాయి. అయితే ఈ బోట్ల వాటి యజమానులు రాకపోవడంతో ఇరిగేషన్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పడవలు కొట్టుకురావడంలో యజమానుల నిర్లక్ష్యం ఉందని పోలీసులు గుర్తించారు. వాటిని ఉద్దేశపూర్వకంగా దిగువకు వదిలారా? ఏదైనా కుట్ర ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మూడు పడవలకు వైసీపీ రంగులు ఉండడంతో ఆ పార్టీ నేతల ప్రమేయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.పడవల ఘటనపై టీడీపీ, వైసీపీ విమర్శలు చేసుకుంటున్నాయి. ఆ పడవల యాజమానులలో ఒకరైన కోమటి రెడ్డి రామ్మోహన్ మీ వాడే , కాదు మీ వాడే అంటూ వైసీపీ, టీడీపీ ట్విట్టర్ వార్ చేస్తున్నారు. ఇరు పార్టీల నేతలతో రామ్మోహన్ ఉన్న ఫొటోలను షేర్ చేస్తున్నాయి. బోట్లు కొట్టుకొచ్చిన ఘటనలో కుట్రకోణం ఉందని టీడీపీ ఆరోపిస్తుంటే, వరదల సహాయ చర్యల్లో ప్రభుత్వం విఫలం అయ్యిందని, వాటి నుంచి డైవర్ట్ చేసేందుకు బోట్ల నాటకం ఆడుతున్నారని వైసీపీ విమర్శిస్తుంది.ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్లకు మరమ్మతులు పూర్తయ్యాయి. మూడు గేట్ల వద్ద భారీ కౌంటర్ వెయిట్లును ఏర్పాటు చేశారు. 67, 69,70 గేట్ల వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్ల వద్ద ఇంజినీర్లు మరమ్మతులు పూర్తి చేశారు. దెబ్బతిన్న కౌంటర్ వెయిట్ల స్థానంలో స్టీల్‌తో తయారుచేసిన భారీ కౌంటర్ వెయిట్లను ఇంజినీర్లు బిగించారు. ఇరిగేషన్ చీఫ్ అడ్వైజర్ కన్నయ్య నాయుడు సూచనలతో కౌంటర్ వెయిట్లు ఏర్పాటు పూర్తి చేశారు. బెకెమ్ ఇన్ ఫ్రా సంస్థ గేట్ల మరమ్మతులు చేపట్టింది. ఐదు రోజులు రేయింబవళ్లు పనిచేసిన సిబ్బంది, ఇంజినీర్లు, అధికారులను గేట్ల మరమ్మతులు పూర్తి చేశారు.సీఎం చంద్రబాబు సహకారం, ప్రోత్సాహం పనులు వేగవంతంగా పూర్తి చేశామని కన్నయ్య నాయుడు తెలిపారు. గేట్లు మరమ్మతు పనులు పూర్తి చేశామని, ఆ మూడు గేట్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. రైతులకు నష్టం జరగకూడదనే రేయింబవళ్లు కష్టపడి పనిచేసి పూర్తి చేశామన్నారు. విరిగిపోయిన కౌంటర్ వెయిట్ తొలగిచామన్నారు. రేపు బోట్లు తొలగింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## భారీ ఆఫర్.. ఎలక్ట్రానిక్ వస్తువులకు

# ఉచితంగా సర్వీస్ సేవలు..

మొదటి పేజి తరువాయి

భారీ వర్షాలు, వరదలు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీగా వరదలు ముంచెత్తడంతో బాధితులు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు వారిని ఆదుకునే పనిలో నిమగ్నమయ్యాయి. ఇటు రాజకీయ నాయకులు, సినీ నటులు, వ్యాపార వేత్తలతోపాటు పలువురు ప్రముఖులు వరద బాధితులకు తమకు తోచిన విధంగా సాయం చేస్తున్నారు. ఇటు రెండు తెలుగు రాష్ట్రాల సీఎం సహాయ నిధికి మనీని ట్రాన్స్ఫర్ చేస్తున్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ.. ఎల్జీ సంస్థ కూడా వరద బాధితులకు సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. వరద బాధితులకు ఉచిత సేవలు అందిస్తామంటూ ప్రకటించింది.ఇందుకు సంబంధించి ఇతర మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం పూర్తి వివరాల్లోకి వెళితే.. తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, ఎన్టీఆర్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వరద భారీగా ముంచెత్తడంతో ఇళ్లలోని టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారికి ఉచిత సేవలు అందించేందుకు ప్రముఖ ఎల్జీ ఎలక్ట్రానిక్ సంస్థ ముందుకువచ్చింది. వరద నీటిలో తడిచిన ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వస్తువులకు ఉచితంగా సర్వీస్ అందిస్తామని స్పష్టం చేసింది. అదేవిధంగా స్పేర్ పార్టులపై 50 శాతం డిస్కౌంట్ కూడా ఇస్తామంటూ వెల్లడించింది. వరద బాధితులు తమ ఎల్జీ వస్తువులు పాడైతే తమను సంప్రదించాల్సిందిగా సదరు సంస్థ కోరింది. దీంతో వరద బాధితులకు కొంత ఊరట లభించనున్నది.

## బుడమేరుకు మళ్లీ వరద..

# ఆ ప్రాంతాలకు మళ్లీ ముంపు ముప్పు

మొదటి పేజి తరువాయి

విజయవాడలో బుడమేరు పరివాహక ప్రాంతాలకు హై అలర్ట్ జారీ చేశారు. కృష్ణా ఇరిగేషన్ సర్కిల్ అధికారులు ఆదివారం అర్ధరాత్రి అత్యవసర హెచ్చరికలను జారీ చేశారు. దీంతో సోమవారం తెల్ల వారుజాము నుంచి పోలీసులు, రెవిన్యూ అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.సెప్టెంబర్ 8వ తేదీ ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో బుడమేరుకు వరద నీరు వచ్చి చేరుతోంది. పరీవాహక ప్రాంతంలో నిరంతరంగా మరియు భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు క్యాచ్‌మెంట్ ఏరియాలో భారీ వర్షపాతం అంచనా వేసినందున, బుడమేరు నదికి ఎప్పుడైనా భారీ మరియు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.ప్రస్తుతం, వెలగలేరు రెగ్యులేటర్ 2.7 అడుగుల ఎత్తులో నీరు ఉంది. బుడమేరు డైవర్షన్ ఛానల్‌కు గండ్లు పడటం, వరద ముంపు ముంచెత్తడం వంటి ఘటనల నేపథ్యంలో మరోసారి వరద వస్తుందని అంచనా వేస్తున్నారు. బుడమేరు ప్రవాహాన్ని దిగువకు విడుదల చేయాల్సి ఉండటంతో ముందే అలర్ట్ జారీ చేశారు. బుడమేరు ప్రవాహం ఏడు అడుగుల ఎత్తుకు చేరుతుందని అంచనా వస్తున్నారు.వరద దిగువకు విడుదల చేస్తే బుడమేరు పక్కనే ఉన్న ఈలప్రోలు, రాయనపాడు, గొల్లపూడి, జక్కంపూడి కాలనీ, సింగ్ నగర్, గుణదల, ఎన్టీఆర్ జిల్లా రామవరప్పాడు తదితర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు.వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను తక్షణమే తరలించి, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, సంబంధిత అధికారులు మరియు ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. తాజా హెచ్చరికల నేపథ్యంలో ఉదయం నుంచి పోలీసులు, రెవిన్యూ యంత్రాంగం అయా ప్రాంతాల్లో వరద హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# ఏలేరుకు వరద ముప్పు

మొదటి పేజి తరువాయి

నేటి రాత్రికి ఏలేరు రిజర్వాయర్ వరద మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. రిజర్వాయర్ అవుట్ ఫ్లో 10 వేల క్యూసెక్కుల ప్రవాహం దాటితే పరిధిలోని గొర్రికండి, గొల్లప్రోలు, కోలంక గ్రామాలకు ఇబ్బంది కలుగుతుంది. మరోవైపు సుద్దగడ్డ అధిక ప్రవాహంతో గొల్లప్రోలులోని సూరంపేట వైపు కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవడం తెలిసిందే. పిఠాపురం నియోజకవర్గం పరిధిలో సీతానగరం, మల్లవరం, రమణక్కపేట, లక్ష్మీపురం గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. ముంపు బాధితులకు అవసరం అయ్యే వారికి సహాయక చర్యలు, నిత్యావసరాలు సిద్ధంగా ఉంచాలన్నారు. వరద ప్రవాహం తగ్గుముఖం పట్టినా, వర్షాలతో ప్రాజెక్టులోకి ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో జిల్లా అధికారులను పవన్ కళ్యాణ్ అప్రమత్తం చేశారు.వరద ప్రభావం ఉంటుందని నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచాలని అధికారులకు పవన్ కు సూచించారు. 2124 మెట్రిక్ టన్నుల బియ్యం, 202 మెట్రిక్ టన్నుల పంచదార, పామాయిల్ లీటర్, అర లీటర్ ప్యాకెట్లు 24 వేల ప్యాకెట్లు సిద్ధంగా ఉంచినట్లు డిప్యూటీ సీఎంకు తెలిపారు. కీలక సమయాల్లో విద్యుత్ అధికారులు ఎవరూ సెలవులు పెట్టకుండా విధుల్లో ఉండి, ఎక్కడ కరెంట్ అంతరాయం వచ్చినా వెంటనే స్పందించేలా చర్యలు తీసుకున్నారు. వరద నీటితో తాగునీరు కలుషితం అయ్యే చాన్స్ ఉందని, క్లోరినేషన్ చేస్తున్నారు. ఆ తరువాతే గ్రామాల్లో రక్షిత మంచినీరు అందిస్తున్నామని అధికారులు తెలిపారు. వంద ముంపు సమయాల్లో ఫైర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పూర్తి సన్నద్ధతతో ఉన్నారని పవన్ కళ్యాణ్ కు జిల్లా అధికారులు తెలిపారు. డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉంటారనీ, ముఖ్యంగా గర్భిణులు, బాలింతలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి నేతృత్వంలో సమష్టిగా పని చేశాం

అనుకోకుండా వచ్చిన బుడమేరు వరద వల్ల విజయవాడ కోలుకోవడానికి కాస్త సమయం పడుతుంది. తుపాన్లు, ప్రకృతి విపత్తులు వచ్చిన సమయంలో అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలే మళ్లీ కోలుకోవడానికి కాస్త సమయం తీసుకుంటాయి. విపత్తు వేళ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు రాత్రింబవళు పని చేస్తున్నారు. అధికార యంత్రాంగం సమర్థంగా పనిచేసేలా ఆయన పూర్తిస్థాయిలో దృష్టి నిలిపారు. వరద బాధితులకు వెనువెంటనే సాయం అందే ఏర్పాట్లు జరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వచ్చిన ఈ విపత్తును సమర్థంగా, సమష్టిగా ఎదుర్కోగలిగాం. వరద తర్వాత కూడా బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. వరద బాధితులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చర్యలు ఉంటాయి.

ఆక్రమణలపై చర్చించి పరిష్కారం మేలు

విజయవాడ బుడమేరు ఆక్రమణల విషయంలో హైడ్రా వంటి వ్యవస్థ కంటే బలమయిన వ్యవస్థ తీసుకు రావాలి. తెలిసో, తెలియకో బుడమేరు లోపల నిర్మాణాలు చేసుకున్న వారితో కలిసి ఒకసారి కూర్చుని మాట్లాడితే మంచిది అన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. నదీ పరివాహక ప్రాంతాల్లో, వాగులు వంకలు ప్రవహించే ప్రాంతాల్లో ఉన్న అక్రమ నిర్మాణదారులను గుర్తించి మొదట వారితో చర్చలు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించేలా ఉంటే బాగుంటుంది. చాలామంది ఆక్రమణల ప్రాంతం అని తెలియక స్థలాలు కొనుక్కొని, ఇల్లు కట్టుకున్న వారు ఉన్నారు. అలాంటివారికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. ప్రజల్లోనూ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు చేయకూడదు అన్న చైతన్యం రావాలి. గత ప్రభుత్వంలో పంచాయతీలకు ఎలాంటి నిధులు అందలేదు.

ఇప్పుడు వరద కష్టంలో ఉన్న పంచాయతీలకు నా వంతు బాధ్యతగా సొంత నిధులతో విరాళం అందించాను. ఆ నిధులు కచ్చితంగా పంచాయతీల ప్రాథమిక అవసరాలకు సరిపోతాయని భావిస్తాను" అన్నారు.

### 400 పంచాయతీలకు విరాళం జమపై సమీక్ష కోసం మంగళగిరికి...

శ్రీ పవన్ కళ్యాణ్ గారు 400 వరద పీడిత పంచాయతీలకి రూ. లక్ష చొప్పున వ్యక్తిగత విరాళం ప్రకటించిన సంగతి విదితమే. ఆ మొత్తాలను ఈ రోజు నేరుగా సంబంధిత పంచాయతీల ఖాతాలకి జమ చేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియపై సమీక్ష నిర్వహించేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజక వర్గంలో పర్యటన ముగించుకొని మంగళగిరికి బయలుదేరారు.

# ఆయనకు కొంచెం తిక్కుంది.. ఆ తిక్కకు లెక్కలేదు. ప్రపంచానికి షాక్ ఇచ్చిన నార్త్ కొరియా

తాజాగా ఉరిశిక్షలు ఇలా కూడా వేస్తారా అనేదానికి మరో ఎగ్జాపుల్ ఇచ్చారు. ఇంతకీ ఏంటా దేశం..? ఎవరా ఆధినేత? ఆయన తిక్కేంటీ అంటారా?ఉత్తర కొరియా సుప్రీం లీడర్ కిమ్ జోంగ్ ఉన్ గురించి స్పెషల్ గా మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన ఏది చేసిన సంచలనమే. తన మొండి వైఖరి గురించి వరల్డ్ వైడ్ గా మాట్లాడుకుంటునే ఉంటారు. అగ్రరాజ్యం అమెరికాతోనే ఢీ అంటే ఢీ అంటూ యావత్ ప్రపంచాన్నే నివ్వెరపోయేలా చేశాడు. అందుకే ఉత్తరకొరియాకు మిత్ర దేశాలకంటే, శత్రువులే ఎక్కువ. అందుకే ఆ దేశం మరో భూమి మీదనే ఉన్న మరొక ప్రపంచంగా పిలుస్తారు జనం. అక్కడి నుంచి ఏ విషయం లీకైనా జనం ఆసక్తిగా చూస్తారు. ఎందుకంటే అవి అంత వింతగా ఉంటాయి. తాజాగా ఆయన తీసుకున్న ఓ నిర్ణయం మరోసారి ఆయన మూర్కత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఆ న్యూస్ ప్రపంచానికి ఒక్కసారిగా షాకిచ్చింది.ప్రస్తుతం నియంత ఎవరు అంటే వెంటనే ఉత్తర కొరియా దేశాధ్యక్షుడు కింగ్ కిమ్ జోంగ్-ఉన్ గుర్తుకొస్తాడు. అలనాటి హిట్లర్ పాలనకు ఏ మాత్రం తగ్గని విధంగా రకరకాల రూల్స్.. శిక్షలతో దేశాన్ని పాలిస్తున్నాడు. అయితే ప్రస్తుతం చాలా దేశాలలో నేరాలకు ఉరి శిక్ష విధించడం కంటే జీవిత జైలు శిక్షను అమలు చేస్తున్నారు. చాలా తీవ్రమైన నేరం అనుకుంటేనే మరణశిక్ష విధించబడుతుంది. అదే సమయంలో చాలా దేశాల్లో మరణశిక్షను రద్దు చేశారు కూడా. అయితే తాజాగా ఉత్తర కొరియా దేశంలో తమ దేశ అధికారులకు మరణశిక్షను విధిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచానికి ఒక్కసారిగా షాక్ ఇచ్చింది.ఇది నార్త్ కొరియా..ఈ దేశం పేరు వింటే చావు అందరి గుండెల్లో వణుకు పుట్టాల్సిందే.. అక్కడ రూల్స్ అలాంటివి మరి.. ఎందుకంటే అది మన భూమి మీదనే ఉన్న మరొక ప్రపంచం. అక్కడి జనాలకు ప్రపంచంలో ఏం జరుగుతున్న సంబంధం ఉండదు. అంతర్జాతీయ వార్తలపై కూడా అవగాహన ఉండదు. కేవలం వారికి అక్కడి అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్.. అతని కుటుంబ సభ్యుల గురించి మాత్రమే తెలుసు. వాళ్లే వారికి దేవుళ్లు.. మరి అలాంటి రాజు రాజ్యాన్ని ఎలా పాలించాలి.. ప్రజలకు బిడ్డలా చూసుకోవాలి.. కానీ కిమ్ అలా కాదు.. తప్పు చేస్తే ఊరితీస్తాడు.అది సామాన్యులైనా.. ఫ్యామిలీ మెంబర్స్ అయినా.. ఇంకెవరైనా.. ప్రపంచం మొత్తం ఒకెత్తు అయితే.. ఉత్తర కొరియాలో కిమ్ పోకడలు మాత్రం మరో ఎత్తు. పాలనలోనే కాదు.. ఆయన పెట్టే రూల్స్ కూడా వెరైటీనే .. ఎంత వెరైటీ అంటే సాధారణంగా ఎవరైనా అధికారులు సరిగ్గా పనిచేయకపోతే ప్రభుత్వ అధినేత ఏం చేస్తారు. మహా అయితే బీపీ తెచ్చుకుని అరుస్తారు. ఇంకా కోపం ఉంటే వారి ప్రమోషన్లు ఆపేస్తారు. ఇంకా చెప్పాలంటే వారి ఇంక్రిమెంట్లు ఆపేస్తారు. వారిని సస్పెండ్ చేస్తారు. లేదా.. ఏదో మూల ప్రాంతానికి బదిలీ చేస్తారు. ఇలా ఏదో ఒక రకంగా వారిపై చర్యలు ఉంటాయి. నేరుగా ఉరితీయడమే. ఉత్తర కొరియా నియంత పాలకుడు. కిమ్ అదే పని చేశారు.నార్త్ కొరియాలో ఇటీవల భారీ వరదలు వచ్చాయి. ఆ వరదలు అలాంటి ఇలాంటి వరదలు కాదు. అసాధారణ రీతిలో వచ్చాయి. కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో సుమారుగా 4వేల మందికి పైగా మరణించారు. 15 వేల మంది నిరాశ్రయులయ్యారు. ఊర్లకు ఊర్లు నీట మునిగాయి. మొత్తంగా వరదల వల్ల ప్రాణ నష్టాన్ని నివారించడంలో అక్కడి ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారు.మామూలుగా మన బెజవాడలో వరదలు వస్తే ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలిసిందే.. ప్రజలను కాపాడుకునేందుకు వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు మానవ దృక్పథంతో స్పందించారు.. ? చూస్తూనే ఉన్నాం. అయితే బెజవాడలో వచ్చిన వరదలు కంటే 30 రెట్లు ఎక్కువ స్థాయి వరదలు ఉత్తర కొరియాకు వచ్చి పలు పట్టణాలను గ్రామలను ముంచి వేశాయి. ఆ వరదల్లో చాలామంది చనిపోయారు.కిమ్ కూడా ప్రజలకు కష్టాలు వస్తే స్పందించాలని అనుకుంటున్నారు. అందుకే వరద బాధిత ప్రాంతాల్లో పడవ వేసుకుని మరి పర్యటించారు. మరికొన్ని ప్రాంతాల్లో బురద నీటిలో నడుచుకుంటు వెళ్లారు. వారి సాధక బాధలు చూసి మనోవేదనకు గురయ్యారు. కిమ్ కూడా చాలా బాధపడ్డారు. ఆఖరికి కిమ్ ఇందులో కూడా ఎవరో ఒకరిని బలి చేయాల్సిందే అని డిసైడ్ అయిపోయారు. వరదల్ని ఆపలేకపోయారని ప్రజలు కిమ్ పై నిందలు వేయలేరు.. కానీ కిమ్ ఏకంగా 30 మందికి పైగా అధికారులను వరదలకు కారణంగా తేల్చారు. మామూలుగా అయితే వారిని ఉద్యోగాల నుంచి తీసేయటమో.. లేదా వారి ఇంక్రిమెంట్లు ఆపటం పనిష్మెంట్ గా చేస్తూ ఉంటారు. కానీ కిమ్ అలా చేయలేదు.. వారిని ఉరితీయాలని నిర్ణయించుకున్నారు. ప్రజలకు చెప్పకపోయినా నష్టం ఏమీ లేదు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై నార్త్ కొరియా అదికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏకంగా నేరుగా ఉరి తీయబడ్డారు. అది కూడా ఒక్కరు కాదు ఇద్దరు కాదు 30 మంది అధికారులు ఉరి శిక్షను అనుభవించారు. మరణశిక్ష విధించిన అధికారుల వివరాలను కూడా అక్కడి మీడియా వెల్లడించలేదు. అయితే ఉత్తరకొరియాలో ఇలాంటి కఠినమైన రూల్స్ కొత్తవేమీ కాదు. చాలాసార్లు ఇలాంటి రూల్స్ అమలు చేశారు అక్కడి అధ్యక్షులు కిమ్. సొంత బాబాయినే వదలలేదు ఆయన.నిజానికి కరోనా సంక్షోభం నుంచి ఉత్తరకొరియా అధికారులను ఉరి తాస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సరిగ్గా పని చేయకపోతే నేరుగా ఉరిశిక్ష విధిస్తున్నారు. కరోనా రాకముందు ప్రతి సంవత్సరం 10 మందిని ఉరి తీసేవాళ్లు.. కానీ ఇప్పుడు మాత్రం 100 మందికి పైగా ఉరి తీస్తున్నారట. వింతవింత ఆంక్షలు, నిబంధనలతో ఎప్పుడూ కిమ్ వార్తల్లో ఉంటారు. ఇక కిమ్ పైశాచికత్వం సాధారణంగా ఉండదనేది బహిరంగ రహస్యం. కిమ్ తనకు ఎదురొచ్చిన వారు ఎవరైనా సరై చెపడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు మంచి ఉదాహరణ తన తండ్రి మరణించిన తర్వాత ఉత్తరకొరియా బాధ్యతల చేపట్టాలని కిమ్ బావ జాంగ్ సాంగ్ తైక్ భావించారు. ఆ ఆలోచన వచ్చినప్పుడే ఆ ఆలోచనతో పాటు ఆయన్ను కూడా అత్యంత కిరాతకంగా అంతమొందించారట కిమ్. ఆ సమయంలో జాంగ్ సాంగ్ తైక్ వర్గం కిమ్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కిమ్ కు నచ్చని వారు ఎవరైనా సరై పాతాళానికి వెళ్లాల్సిందే అని అతని స్నేహితులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే గతంలో అవినీతి ఆరోపణల కారణంగా సొంత మామ జాంగ్ సంగ్‌కి కూడా కిమ్ జాంగ్ మరణ శిక్ష విధించారు. కుక్కల బోనులోకి పంపించి అతన్ని హత్య చేయించారు. అక్కడి మీడియా కూడా జాంగ్ సంగ్ ను కుక్క కంటే అధ్వాన్నమైనవాడిగా అభివర్ణించింది. ఆ తర్వాత తన సోదరుడు కిమ్ జోంగ్ నామ్ ను సైతం కిమ్ విషం పెట్టి హత్య చేయించారు. కౌలాలంపూర్ లో జరిగిన ఈ హత్య ప్రపంచాన్నే నివ్వెరపరిచింది.ఇలా ఒక్కటేమిటి చివరికి ప్రత్యర్థి దేశం ప్రోగ్రామ్స్ చూసిన కిమ్ కి కోపమే. దక్షిణ కొరియా డ్రామా సిరీస్ లను చూసినందుకు30 మంది టీనేజర్లకు ఉత్తర కొరియా ఉరిశిక్ష అమలు చేసిందని దక్షిణ కొరియా మీడియా పేర్కొంది. ఇంతకు ముందు కరోనా టైంలో ఉత్తర కొరియా ను బందీ చేశాడు కిమ్. బయట దేశాల నుంచి రాకపోకలు, నార్త్ కొరియా వాళు బయటకు వెళ్లకుండా కఠినంగా వ్యవహరించారు. కానీ ఓ దంపతులు మాత్రం పిల్లాడితో దేశం నుంచి వెళ్లేందుకు ప్రయత్నించారు. బ్యాంకాక్ బోర్డర్ వద్దకు చేరుకున్నారు.నార్త్ కొరియా నుంచి బ్యాంకాక్ బోర్డర్ లోకి వెళ్తుండగా బోర్డర్ వద్దనుండే సిబ్బంది వారిని పసిగట్టి బంధించారు. ఎందుకు బోర్డర్ దాటేందుకు ప్రయత్నించారని అడుగగా.. అసలు విషయం చెప్పారు. కానీ నార్త్ కొరియా సిబ్బంది వారి మాటలను నమ్మలేదు. బోర్డర్ దాటేందుకు ప్రయత్నించి నేరం చేశారంటూ నిందించి వారికి ఉరిశిక్ష విధించారు. ఆ బాలుడు మైనర్ కావడంతో అతడిని మాత్రం హోమ్ కు తరలించారు. ఇలా ఏ తప్పు చేయని వారిని ఉరితీసిన నార్త్ కొరియా విమర్శలను ఎదుర్కొంటోంది. పాపం ఆ దంపతులు ఏ తప్పు చేయకపోయినా తనువు చాలించారు. ఇలా బయటికి రాని ఎన్నో ఘటనలున్నాయి. దీనిపై దేశంలోనే కాదు.. అంతర్జాతీయ సంస్థలు మండిపడుతున్నాయి. కానీ కిమ్ మాత్రం ఇవేం పట్టించుకోకుండా అయినా కిమ్ మాత్రం తాను చేసిన పనిని సమర్థించుకుంటున్నారు. ఇది మాత్రం దుర్మార్గమైన చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం వీఆర్వోపై

# క్రమశిక్షణా చర్యలు

విజయవాడ : వరద బాధితులకు ఏపీ ప్రభుత్వం అండగా నిలబడి, వారికి ఉచితంగా సరుకులు పంచింది. మరోవైపు ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్లకు కౌంటర్ వెయిట్స్ సైతం అమర్చారు. విజయవాడను ముంచిన బుడమేరు గండ్లను సైతం రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిదక చర్యలు చేపట్టి పూడ్చింది. కానీ విజయవాడలో ఓ వీఆర్వో చేసిన పనికి అంతా షాకయ్యారు. తమకు ఆహారం, నీళ్లు రావడం లేదని వరద బాధితుడు ప్రశ్నించడంతో ఆవేశానికి లోనైన వీఆర్వో జయలక్ష్మీ అతడిని చెంపదెబ్బ కొట్టింది. ఈ ఘటనపై స్పందించిన చంద్రబాబు ప్రభుత్వం వీఆర్వోపై క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. వీఆర్వో జయలక్ష్మీని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన ఆమెకు షాకాజ్ నోటీసులు జారీ చేశారు.విజయవాడలో వరద బాధితులపై మహిళా వీఆర్వో చెలరేగిపోయింది. తమ వీధిలో మంచినీరు, ఆహారం అందలేదని ప్రశ్నించినందుకు ఓ వ్యక్తి చెంప పగలగొట్టింది జయలక్ష్మీ. అక్కడితో ఆగకుండా పోలీసుల ముందే చెప్పరాని పదాలు వాడుతూ బాధితుడిని దుర్భాషలాడింది. బాధితుడు తనను ప్రశ్నిస్తుంటే ఫోన్ లో రికార్డ్ చేసి బెదిరింపులకు దిగింది. అయితే వరద సాయం అడిగితే చెయ్యి చేసుకోవడం ఏంటని బాధితుడితో పాటు స్థానికులు జరిగిన ఘటనతో ఒక్కసారిగా షాకయ్యారు. తమకు ఆహారం, మంచినీళ్లు లేవని అడిగితే వారికి సహాయక చర్యలు చేపట్టాల్సింది పోయి, ఓ వ్యక్తిపై మహిళా అధికారిణి దుర్భాషలాడుతూ చెయ్యి చేసుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీఆర్వో జయలక్ష్మీపై చర్యలు తీసుకోవాలని బాధితుడు, స్థానికులు డిమాండ్ చేశారు. ఘటనపై ఏపీ ప్రభుత్వం స్పందించింది. వరద బాధితుడిపై దురుసుగా వ్యవహరిస్తూ చెయ్యి చేసుకున్నందుకు ఆమెను విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.వరద బాధితులకు ప్రభుత్వం, అధికారులు అండగా ఉండాలని సీఎం చంద్రబాబు ఇదివరకే సూచించారు. కానీ కొన్నిచోట్ల అవాంఛనీయ ఘటనలు జరగుతున్నాయి. బాధితులతో సంయమనంగా వ్యవహరించి, వారికి సర్దిచెప్పడంతో పాటు సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు చంద్రబాబు. వరద బాధితులకు సహాయం చేయడంలోగానీ, వరద పరిస్థితులపైగానీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని అధికారులతో పాటు మంత్రులను సైతం ఇదివరకే చంద్రబాబు హెచ్చరించారు. కానీ కొందరు ఉద్యోగుల తీరు మారకపోవడంపై ప్రభుత్వం సీరియస్ అయింది.సీఎం చంద్రబాబు విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాలైన ఊర్మిళానగర్, భవానీపురం ప్రాంతంలో సోమవారం పర్యటించారు. బాధితులను పరామర్శించడంతో పాటు ప్రభుత్వం నుంచి అందుతున్న సాయంపై ఆరా తీశారు. వరద బాధితులను అడిగి వారి కష్టాలు తెలుసుకున్నారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు ఏపీ ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోందని, మంత్రులు, అధికారులు ఇంకా బురదలోనే పనిచేస్తూ.. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.

## కోల్‌కతా రేప్ కేసు విచారణలో

# న్యాయవాదికి సీజేఐ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

గత రెండు గంటలుగా మీ తీరు గమనిస్తున్నాను. మీరు ముందుగా మీ పిచ్‌ని తగ్గించగలరా? ప్రధాన న్యాయమూర్తి మాట వినండి, మీ పిచ్‌ని తగ్గించండి. మీరు మీ ముందు ముగ్గురు న్యాయమూర్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫారమ్‌లో ఈ కార్యక్రమాలను చూస్తున్న ప్రేక్షకులను ఉద్దేశించి కాదు.' అని సీజేఐ అన్నారు.ఈ మేరకు విచారణ సందర్భంగా లాయర్ గొంతు తగ్గించాలని సీజేఐ చంద్రచూడ్ హెచ్చరించారని ఎన్‌డీటీవీ పేర్కొంది. తర్వాత న్యాయవాది బాగ్చీ కోర్టుకు క్షమాపణలు చెప్పారు. విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు లాయర్లు ఏకకాలంలో వాదించడం అలవాటు లేదన్నారు. 'ఒకే సమయంలో 7-8 మంది వాదించుకునే ఈ రకమైన న్యాయవాదం నాకు అలవాటు లేదు.' అని సీజేఐ అన్నారు.సోమవారం నాటి విచారణ సందర్భంగా వైద్యురాలిపై అత్యాచారం, హత్య తర్వాత కొనసాగుతున్న వైద్యుల నిరసనపై భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ మాట్లాడారు. వృత్తిపరమైన విధులకు ఆటంకం కలిగించేలా నిరసనలను అనుమతించబోమని అన్నారు. నిరసన తెలిపిన వైద్యులు విధుల్లో చేరకపోతే, వారిపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు తీసుకోకుండా అడ్డుకోలేమని పేర్కొంది.కోల్‌కతాలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఆగస్టు 9న జరిగింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. తర్వాత ఈ కేసును సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది.

# పెరిగిన గోదావరి..

మొదటి పేజి తరువాయి

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. సోమవారం ఉదయం 6 గంటలకు 25.3 అడుగులున్న నీటిమట్టం.. సాయంత్రం 6 గంటలకు 29.6 అడుగులకు చేరింది. మంగళవారం తొలి ప్రమాద హెచ్చరిక 43 అడుగులకు చేరుకునే అవకాశాలున్నట్లు సమాచారం. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో గత రెండ్రోజుల నుంచి సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. ఇక సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 78 మండలాల్లో 1 నుంచి 6 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా, కృష్ణా, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు నిలకడగా వరద వచ్చిచేరుతోంది. సోమవారం ఆల్మట్టి ప్రాజెక్టుకు 94 వేల క్యూసెక్కులు, నారాయణపూర్ ప్రాజెక్టుకు 65 వేలు, జూరాల ప్రాజెక్టుకు 2.05 లక్షలు, తుంగభద్రకు 34 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 2.54 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా... 2.27లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. నాగార్జునసాగర్‌కు 2.04 లక్షల క్యూసెక్కులు ఉండగా.. 1.37లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదైంది. గోదావరి బేసిన్‌లోని శ్రీరాంసాగర్‌కు 42 వేలు, శ్రీపాద ఎల్లంపల్లికి 1.37 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతోంది. మేడిగడ్డ బ్యారేజీకి 3.51 లక్షల క్యూసెక్కులు, సమ్మక్కసాగర్ (తుపాకులగూడెం)కు 6.37 లక్షలు, దుమ్ముగూడెంకు 3.58 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది.

నేడు, వర్షాలు..

రాష్ట్రంలో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. చాలా జిల్లాల్లో గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఆయా జిల్లాలకు యెల్లోఅలెర్ట్ జారీ చేసింది.

# ఆ రోజు ప్రజలు నా వెంట ఉన్నారు... వారి కోసం జీవితాన్ని అంకితం చేసి పని చేస్తాను: చంద్రబాబు

**గత ఏడాది తనను అక్రమంగా అరెస్ట్ చేసిన రోజున ప్రజలు తన వెంట ఉన్నారన్న సీఎం**

**తొమ్మిది రోజులుగా ప్రజల మధ్య బస్సులోనే ఉన్నానన్న చంద్రబాబు**

**అధిక వర్షాలు, గత పాలకుల పాపాలు విజయవాడకు శాపంగా మారాయని ఆవేదన**



అమరావతి: గత ఏడాది ఇదే రోజున నాటి వైసీపీ ప్రభుత్వం తనను అక్రమంగా అరెస్ట్ చేసిందని, ఆ రోజు ప్రజలంతా తన వెంటే నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తనపై అంతటి ఆదరణ చూపిన ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసి పని చేస్తానన్నారు. ఈ రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన చంద్రబాబు ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... ప్రజలకు కష్టం వస్తే తొమ్మిది రోజులుగా వారి మధ్య... బస్సులోనే ఉన్నానన్నారు. వారి మధ్యే ఉంటూ వారి కోసం పని చేస్తానని వ్యాఖ్యానించారు. అధిక వర్షాలు, గత పాలకుల పాపాలు ఇప్పుడు విజయవాడ ప్రజలకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. బుడమేరు నుంచి కొల్లేరుకు నీరు వెళ్లకుండా కబ్జా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సర్వశక్తులు ఒడ్డి ప్రజలను కొంత వరకు ఆదుకున్నట్లు చెప్పారు. ముంపు ప్రాంతాల్లో హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా ఆహారం సరఫరా చేసినట్లు చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. తాము ఇంత చేస్తుంటే వైసీపీ నేతలు మాత్రం తమపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. అయినా తనకు వచ్చిన ఇబ్బంది లేదని... తనకు ఏడు లక్షల మంది వరద బాధితుల కష్టాలే కనిపిస్తున్నాయన్నారు. వరద ప్రాంతాల్లో వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. వరద ప్రాంతాల్లోని ఇళ్లలో వస్తువులన్నీ పాడైపోయినట్లు చెప్పారు

# కనిగిరిలో ఆర్మీ సైకిల్ యాత్ర



కనిగిరి ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్)టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్మీ సైకిల్ యాత్రచేపడుతున్నారు.కశ్మీర్ లోని సియాచిన్ నుంచి అండ మాన్ నికోబార్ దీవుల్లోని ఇందిరా పాయింట్ వరకు చేప డుతున్న సైకిల్ యాత్ర కనిగిరి కి చేరుకున్న సందర్భంగా సైకిల్



యాత్ర అమరావతి గ్రౌండ్స్ నుంచి సైకిళ్ళపై జాతీయ జండాలు చేతబట్టి ర్యాలీగా కూటమి శ్రేణులతో కలసి ప్రభుత్వ హై స్కూల్ ప్రాంగణంకు చేరుకున్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.చర్చి సెంటర్ నుంచి జూనియర్ కాలేజ్ వరకు విద్యార్థులు 400 అడుగుల భారీ జాతీయ జండాతో ఘన స్వాగతం పలికారు ప్రజలు, దేశభద్రతే లక్ష్యంగా ఆర్మీ కృషి చేస్తుందని విద్యార్థులకు ఆర్మీ మేజర్లు అవగాహన పరచారు.ఇప్పటి వరకు కనిగిరికి యాత్ర 3269 కిలోమీటర్లు వరకు సాగింది.మొత్తం యాత్ర 5,500 కి.మీ మేర చేపట్టనున్నారు.ఈ యాత్రలో మేజర్లు, సిపాయిలు, కనిగిరి సీఐ ఎస్ఐ ఎన్ సీసీ స్టూడెంట్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని కారంపూడి ముదిరాజుల కాలనీ వాసులు

ఎలక్షన్ సమయంలో మినహా తమ వైపు చూడని ప్రభుత్వం, రాజకీయ నాయకులు



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్):ముందుగా గుర్తు వచ్చే గ్రామం కారంపూడి క్రీ.శ 12వ శతబ్దంలో ప్రసిద్ధి చెందిన పల్నాడు యుద్ధం జరిగిన ప్రదేశంగా తెలుగు చరిత్రలో ఇది ఒక ముఖ్యమైనా స్థానాన్ని ఆక్రమించింది. పల్నాడు యుద్ధం ఆంధ్ర కురుక్షేత్రం గా చరిత్రలో నిలిచిపోయింది. అంతటి ఘన ఖ్యాతి కలిగిన కారంపూడి నేడు అభివృద్ధికి నోచుకోని కుగ్రామంగా కనిపిస్తుంది. దాచేపల్లి రోడ్డు లోని ముదిరాజుల కాలనిలో నేటికీ వారికీ కనీస మౌలీక సదుపాయాలు (రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ )ఎన్ని ప్రభుత్వాలు మారిన వారికీ వాటిని కలిపించలేదు. ఎదురు చూపులే తప్ప తమవైపు, చూసే రాజకీయ నాయకులు కానీ, ప్రభుత్వాధికారులు కానీ లేరు. రోడ్డు లేకపోవడంతో మురుగు నీరు ఎక్కడిక్కడ నిలిచి, విషవ్యాధులు వ్యాపిస్తున్నాయి. అంటూ కాలనీ వాసులు వాపోతున్నారు.ఈ కూటమి ప్రభుత్వం అయినా చొరవ తీసుకొని తమ జీవితాభివృద్ధికి కృషి చేయాలనీ కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

## శాటిలైట్ కాలనీలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



వరదయ్య పాలెం, (శుభోదయం న్యూస్ ):స్వామివారికి వివిధ రకాల పిండివంటలతో నైవేద్యాలను సమర్పించారుఈ వేడుకల్లో ప్రత్యేక అతిథులుగా టీడీపీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ పన్నెం నిర్మల్ కుమార్, మరద వాడ సర్పంచ్ కుమార్ నాయుడు, కాతారి ఉదయ్,విజయ్ కుమార్,జనసేన నాయకులు వెంకటేశ్వర్లు (భారత్ గ్యాస్ ఏజెన్సీ అధినేత) , పాత్రికేయులు సత్యవేడు కాన్సస్సీ ఇన్చార్జి ఈనాడు కిన్నెర ఉమా మహేష్,దొడ్డి శేఖర్,డిల్లీ ప్రకాష్, మూగాల పోలయ్య,బాబురెడ్డి, చికెన్ సురేష్ అన్న కార్యనిర్వహకులు ద్రోణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును ప్రవేట్ పరం చేయెద్దు : ఏ.ఐ.టి.యు.సి డిమాండ్




వరదయ్య పాలెం, (శుభోదయం న్యూస్):విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను ప్రైవేటు పరం చేయొద్దని ఏఐటీయూసీ మరియు ప్రజా సంఘాలు సెప్టెంబర్ 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఆ సందర్భంగా ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ 32 మంది ఆంధ్రుల ప్రాణాల బలిదానంతో సాధించుకున్న పరిశ్రమని. ఆనాడు ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో ఢిల్లీ పార్లమెంట్లో ఉన్న కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఉమ్మడిగా తమ పదవులకు రాజీనామాలు చేశారని చిన్ని రాజ్ గుర్తు చేశారు విశాఖ ఉక్కు పరిశ్రమ 20వేల ఎకరాలలో విస్తరించి సంవత్సరానికి 73 లక్షల దేశంలోనే నాణ్యత గల ఉకుక్ తయారు చేయగలిగినటువంటి. వేలాదిమంది కార్మికులు ఉద్యోగస్తులకు ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమని రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్ర రాష్ట్రానికి తల మానికంగా ఉన్న పెద్ద పరిశ్రమని. విశాఖ ఉక్కు ఆంధ్రులఅకు అనే నినాదం చరిత్ర కలిగిందని. ఇలాంటి పరిశ్రమను ప్రైవేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పంనుతుందని రాష్ట్రంలో ఉన్న గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటుపరం కాకుండా ఉండడానికి కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి చర్యలకు పూనుకోవడం లేదని ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని ఇది రాష్ట్ర ప్రజలకు రాష్ట్రంలో నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం సొంతంగా గనులు ఏర్పాటు చేయకపోగా పక్కనే ఉన్న గంగవరం పోర్టు నుంచి కో కింగ్ కోల్ ను రానివ్వడం లేదు అందువల్ల గత సంవత్సరం రోజుకు 10 కోట్లు నష్టం వస్తా ఉంటే ఈ సంవత్సరం రోజుకు 15 కోట్లు నష్టం వస్తా ఉందని ఉత్పత్తి సామర్థ్యం కూడా గతంలో 73 లక్షల టన్నులు ఉంటే ఇప్పుడు 45 లక్షల టన్నులకు దిగజార్చారని ఈ విధంగా నష్టాల ఊబిలోకి నెట్టి ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రబన్నుతున్నాయని పై చర్యలు విరమించుకొని పరిశ్రమను కాపాడాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు సిపిఐ మండల కార్యదర్శి ఖాతారి తరుణ్ కుమార్. మాట్లాడుతూ కేంద్ర ఉక్కు గనుల మంత్రి కుమారస్వామి సహాయం మంత్రి శ్రీనివాస్ వర్మ ఇటీవల ఉక్కు పరిశ్రమకు వచ్చినప్పుడు ప్రైవేట్ పరం కానీ మని ఇచ్చినటువంటి హామీని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరిక చేశారు సత్తి వేడు నియోజకవర్గ ఏఐటియుసి యువనాయకులు నాగార్జున చంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో విశాఖ ఉక్కును ప్రైవేటు పరం కానీ మని హామీ ఇచ్చారు అని ఆ మాటను కాపాడుకోవాలని లేకుంటే చరిత్ర హీనులవుతారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డి సిద్దులయ్య బి చంద్రశేఖర్ పి బాల గురునాథం ఎన్ కృష్ణమూర్తి ఆటో యూనియన్ నాయకులు జయరామయ్య. ముని రాజా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అన్న సమారాధన కార్యక్రమం



బుచ్చియ్యపేట, (శుభోదయం న్యూస్): గణపతి నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా వడ్డాది మెయిన్ రోడ్డు పలుకూరి బంగార్రాజు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రులు లో భాగంగా మంగళవారం భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి గణనాదుడిని దర్శించుకుని అన్నప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మన్నేటికోట ఎస్టీ కాలనీలో దారుణం

తొమ్మిదేళ్ల చిన్నారిపై వరుసకు బాబాయి అరాచకం






కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):తినుబండారాలు పెడతానని మాయమాటలు చెప్పి చిన్నారిని తీసుకెళ్ళిన తుమ్మల కార్తీక్ సోమవారం అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అత్యాచారానికి గురైన ఆ చిన్నారి బాధతో కేకలు పెట్టడంతో ఆ కీచకుడు పరారైనాడు. జరిగిన దారుణాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు ఉలవపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాధితురాలిని కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.

## వినాయకుడిని దర్శించుకున్న టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):పట్టణంలోని కొత్తపాలెం కృష్ణ బలిజ సంఘం యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా నాల్గవ రోజు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కృష్ణ బలజ సంఘం వారు ఎంతో భక్తి శ్రద్ధలతో ఐక్యమత్యంగా కలిసి వినాయకుడిని ఏర్పాటు చేసుకొని ఘనంగా పండుగను నిర్వహించుకుంటున్నారని

## పౌష్టికాహారవినియోగం తల్లిబిడ్డలకుశ్రేయస్కరం -సిడిపిఓ



బిట్రగుంట, (శుభోదయం న్యూస్) బలవర్ధకమైనపౌష్టికాహారాన్ని సమపాళ్లలో తీసుకోవడం తల్లిబిడ్డలకు శ్రేయస్కరమని, అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేసే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవడం వలన గర్భవతులు బాలింతలకు రక్తం వృద్ధి చెంది రోగనిరోధక శక్తి పెరుగుతుందని కావలి ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్




సిడిపిఓ సౌజన్య అన్నారు పౌష్టికాహారమాసోత్సవాలలో భాగంగా మంగళవారం బోగోలు మండలం జక్కేపల్లి గూడూరు అంగనవాడి కేంద్రంలో గర్భవతులు బాలింతలతో ఆమె మాట్లాడారు పరిసరాలలో దొరికే ఆకుకూరలు చిరుధాన్యాలు తీసుకోవడం వలన పోషకాహార లోపాన్ని అధికమించి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చున్నారు పై కార్యక్రమంలో సూపర్వైజర్లు కె కోటేశ్వరి సుప్రజ మహిళా పోలీస్ ఆశ అంగన్వాడి కార్యకర్తలతో పాటు గర్భవతులు బాలింతలు హాజరయ్యారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలి - ఏఐటియుసి




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్ అన్నారు. స్థానిక కోటారెడ్డిభవన్లో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు మురళి అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించాలని ఈనెల 10వ తేదీ రాస్తారోకో కు పిలుపునివ్వడం జరిగిందని వారు అన్నారు. రాస్తారోకో చేస్తున్న ప్రతి ఏరియాలో పోలీసులు జొరబడి వారిని అరెస్టు చేయటం సరికాదని అన్నారు. ప్రజా హక్కులు కాపాడాల్సిన పోలీసులే హక్కుల కోసం పోరాట కార్మిక సంఘాలకు నోటీసులు ఇవ్వడం సరికాదని వారు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఎవరిని తమ హక్కుల కోసం పోరాటం చేయకుండా పోలీసులను ఉపయోగించి పోరాటాలను అణగదొక్కారని అదే బాటలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేయటం మంచి పద్ధతి కాదని వారు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను అమ్మే ప్రయత్నం చేస్తూ దేశ ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని వారు ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మోడీ చేసిన ప్రజావ్యతిరేక పాలనకు జగన్మోహన్ రెడ్డి ఆమోదించారని దానిని మా ప్రభుత్వం వస్తే రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్తులను కాపాడతామని టిడిపి, జనసేన చెప్పడం జరిగిందన్నారు. వారు చెప్పిన విధంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలే తిరిగి ఈ ప్రభుత్వం చేస్తే ఉద్యమ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నత్తా రామారావు, కోటేశ్వరరావు, ఉప్పుటూరు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఆర్ లో భారత్ఆర్మీ జవాన్లు



కావలి,(శుభోదయం న్యూస్) :బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను భారత ఆర్మీ విజిట్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ఆర్మీ 60 మంది తో చియాచిన్ నుండి ఇందిరాపాట్ (అండమాన్ నికోబార్ దీవులు) వరకు సైకిల్ ర్యాలీ తో 5500 కిలోమీటర్లు చేస్తున్న సందర్భంగా మధ్యలో ఆర్ఎస్ఆర్ కళాశాలను విజిట్ చేసి బీటెక్ విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయినట్లు వారు తెలిపారు. ఈ సైక్లింగ్ ర్యాలీకి మేజర్ అభినవ్ రావత్ మరియు మేజర్ అభిజిత్ సింగ్ ల పర్యవేక్షణలో జరిగిందని తెలిపారు. ఈ ఇంట్రా క్ట్ సెషన్లో మేయర్ అభినవ్ రావత్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇండియన్ ఆర్మీలో మూడు రకాలుగా గొప్ప ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఒకటి ఎలక్ట్రానిక్స్ విద్యార్థిని విద్యార్థులకు సిగ్నల్ సిస్టం లోను ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ విద్యార్థిని విద్యార్థులకు అన్ని వాహనాలు మరియు వెపన్స మెయింటెనెన్స్ లోనూ ఇతర విద్యార్థులకు ఇతర అన్ని రంగాలలో అద్భుతమైన అవకాశాలు ఉంటాయని వారు తెలిపారు. ఇంకా వారు మాట్లాడుతూ ఇండియా ఆర్మీ అంటే ప్రాంతాలు కాదు రాష్ట్రాలు కాదు మనమంతా భారతీయులమని నినాదంతో జీవించి ఉంటూ ఉంటామని మీరు కూడా అలాగే ఉంటారని విద్యార్థినీ విద్యార్థుల దగ్గర ప్రామిస్ కూడా తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలు అధిపతులు బీటెక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ అనుమతి లేనిదే ప్లాట్లు వేయరాదు...అమ్మ రాదు...

నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవ్...

-ఇంచార్జ్ ఎంపీడీవో మనోహర్ బాబు



నంబులపూలకుంట,(శుభోదయం న్యూస్):మండలంలో పంచాయతీ అనుమతి లేకుండా ప్లాట్లు వేయరాదని, అమ్మకూడదని, కొనరాదని ఇంచార్జ్ ఎంపీడీవో మనోహర్ బాబు తెలిపారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో గల సర్వేనెంబర్ 274, రెండో లెటర్లో అనుమతులు లేకుండా ప్లాట్ వేసిన స్థలములో మంగళవారం ఇంచార్జ్ ఎంపీడీవో మనోహర్ బాబు, పంచాయతీ కార్యదర్శులు రమేష్, ముబారక్ కలిసి పారిశుద్ధ కార్మికులచే స్థలాలములో పాతినరాళ్లను తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనుమతి లేకుండా స్థలాన్ని అమ్మకాలు చేరాదన్నారు. ప్రజలు గమనించి లేఅవుట్ ఉంటేనే కొనుగోలు చేయవచ్చు అన్నారు. లేఔట్ లేకుండా కొనుగోలు చేస్తే ఇంటి కట్టడానికి అనుమతి ఇవ్వమని తెలిపారు. ప్రజల నష్టపోకుండా ముందస్తుగా గమనించి మోసపోవద్దన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా ప్లాట్లు వేసి అమ్మకాలు జరపాలనుకునే వారిపైన చట్టపరమైన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు.

## గోపిరెడ్డి వారి పల్లి లో ఘనంగా వినాయక నిమజ్జనం



తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం లోని సి ఆర్ పల్లి గ్రామం గోపిరెడ్డి వారి పల్లి లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు .వినాయక నిమజ్జనం కు చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అదేవిధంగా యువత ఉత్సాహం తో వినాయకుడి ముందు రంగులు పూసుకుంటూ డీజే సాంగులు పెట్టుకొని డాన్సులు వేస్తూ డ్రమ్స్ లు మేళాలు వాయిదాలు తో వినాయకుడు ముందు సంబరాలు జరుపుకున్నారు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి గణపయ్యకి పూజలు చేశారు అదేవిధంగా సి ఆర్ పల్లి చెరువులోకి వెళ్లి నిమజ్జనం చేయడం జరిగింది అదేవిధంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుపతి మహేశ్వర, రామచంద్ర, సురేంద్ర, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



తనకల్లు, (శుభోదయం న్యూస్ ):: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కదిరి గర్ల్స్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై విద్యార్థులకు కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా విచ్చేసిన భాస్కర్ వేంపల్లె క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ గా ఆఫ్ శ్రీ సత్య సాయి మరియు అనంతపురము గారు విచ్చేసి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,%ూౠ% మందులు, ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ సత్య సాయి మరియు అనంతపురము క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ భాస్కర్ వేంపల్లె గారు,గర్ల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ %వీఎ% ప్రసాద్ గారు,ఉపాధ్యాయులు,జన జాగృతి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, ప్యారి,నీరజ,రమాదేవి,నిర్మల పాల్గొన్నారు.

## వినాయకుని లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న మల్లెం అశోక్



తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం బాలసముద్రం పంచాయితీలో ఘనంగా వినాయక నిమజ్జనం జరుపుకున్న గ్రామస్తులు అలాగే కొక్కంటి క్రాస్ నందు యూనియన్ బ్యాంక్ వెనకాల వినాయక చవితి సందర్భంగా ఆ కాలనీ వాసులందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని ఏర్పాటు చేయడం జరిగినది మరి గణేష్ నిమర్జనం రోజు మూడు రోజులుగా భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహించారు అక్కడ ఏర్పాటు చేసిన ఐదు కేజీల లడ్డును వేలంపాట ద్వారా 3800 పాట పాడి లడ్డును దక్కించుకున్న జిల్లా వాల్మీకి అధ్యక్షుడు అశోక్ దక్కించుకున్నారు. లడ్డూను సత్యసాయి జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ కార్యక్రమంలో సర్పంచ్ బుగిడే చంద్ర వేణుగోపాల్ నాయుడు గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ అప్ప ఆదిశేషు మహేష్ యాదవ్ శ్రీనివాసులు సత్యనారాయణ పీజీ కిష్టప్ప టీ సదుం శ్రీనివాసులు శామీర్ ఎమ్మెస్ శ్రీనివాసులు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## వి ఎస్ ఆర్ సేవా సంస్థనుండి విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం



బుచ్చయ్యపేట, (శుభోదయం న్యూస్ ): బుచ్చయ్యపేట మండలం పొట్టి దొరపాలేం గ్రామంలో నివాసం ఉంటున్న వి ఎస్ ఆర్ సేవా సంస్థ అధినేత వడ్డీ సత్య రావు కొంతమంది దాతల సహాయ సహకారాలతో మంగళవారం విజయవాడ వరద బాధితులకు స్వయంగా వెళ్లి సుమారుగా 500 మంది బాధితులకు నిత్యవసర సరుకులు దుప్పట్లు చిన్నపిల్లలకి పాలు ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ ఆర్ సేవా సంస్థ అధినేత వడ్డీసత్యారావు ,వడ్డీ అచ్చం నాయుడు, రమణ, ముత్యాల నాయుడు, సురేష్ పాల్గొనీ తమ వంతు సహాయ సహకారాలు విజయవాడ వరద బాధితులకు అందించారు.

## వినాయక చవితివేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి, (శుభోదయం న్యూస్):కావలిరూరల్ మండలం కట్టకిందపాలెం,ఆనెమడుగు, మొండిదిన్నెపాలెం గ్రామాలలో మహాగణపతి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకచవితివేడుకల్లోమంగళవారం కావలిఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.. స్థానిక నాయకులు తుళ్లూరుసురేష్, గ్రామస్తులు ఉత్సవకమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.. గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు..అనంతరం కావలి రూరల్ మండలం సర్వాయపాలెంలో మహాగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.. కేతిరెడ్డి విష్ణుతేజ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## గణనాథులకు జేజేలు.. కృష్ణమ్మ ఒడిలో వీడ్కోలు



రెంటచింతల, (శుభోదయం న్యూస్): మండలంలోని వివిధ ప్రాంతాల్లోని మండపాల్లో కొలువుదీరి మూడు రోజులు పాటు భక్తుల విశేష పూజలందుకున్న గణనాథులు మంగళవారం సత్రశాల సమీప పవిత్ర కృష్ణా నది ఒడికి చేరారు. ఊరేగింపుల్లో వినాయకులకు జేజేలు పలుకుతూ కృష్ణమ్మ చెంతకు చేర్చిన భక్తజనం వీడ్కోలు పలుకుతూ నిమజ్జనం చేశారు. పార్వతీ తనయ.. ఇక సెలవు అంటూ ఘనంగా వీడ్కోలు చెప్పారు.ఆధ్యాత్మిక నినాదాలు ఒకవైపు.. డప్పు చప్పుళ్ళ హోరు.. మంగళ వాయిద్యాలు.. యువతీ యువకుల నృత్యాలు.. చిన్నారుల కేరింతల నడుమ భారీ ఊరేగింపులతో గణేష్ నిమజ్జనం సాగింది. గత మూడు రోజులుగా ప్రజలు వినాయక ప్రతిమలకు విశేష పూజలు నిర్వహించి అన్నదానాలు చేపట్టారు. అనేక చోట్ల వినాయకుని వద్ద ఉంచిన లడ్డూలను వేలం వేశారు. భక్తులు ఆయా ప్రాంతాల్లోని వినాయకుని చేతిలో ఉంచిన లడ్డూలను దక్కించుకునేందుకు పోటీపడ్డారు. మూడు రోజుల అనంతరం వినాయకులను డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి నిమజ్జనం చేశారు. మహిళలు, యువత విశేషంగా పాల్గొన్న ఊరేగింపుల్లో పోలీసుల భద్రత నడుమ సజావుగా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం జరిగింది.

### జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు

## డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్

### గ్రామాలలో ప్రజలు అంటువ్యాధులకు గురికాకుండా చర్యలు



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్)కుక్కునూరు : భారీ వర్షాల కారణంగా జిల్లాలో అనేక గ్రామాలు నీటమునిగి బురదమయం అవ్వడంతో జిల్లా వ్యాప్తంగా రెండు వారాలపాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా గ్రామాలలో పంచాయతీ సిబ్బంది ఏవిధంగా పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నారో పరిశీలించడానికి మంగళవారం ఆకస్మికంగా కుక్కునూరు మండలం వచ్చారు. సందర్భంగా గ్రామంలో అనేక ప్రాంతాలు సందర్శించిన డీపీఓ త్రాగునీటి స్కీంని పరిశీలించి దగ్గరలో ఉన్న ప్రధాన వాల్వ్ ఛాంబర్ తనిఖీ చేసారు. చుట్టుప్రక్క ప్రాంతాలను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే కాచి చలార్చిన నీరు మాత్రమే త్రాగాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 5 వందల 47 గ్రామ పంచాయతీలలో 547 పారిశుధ్య టీంలు వేసి నిరంతరం మురుగునీటి కాల్వలు శుభ్రపర్చడం, చెత్తకుప్పలు తొలగించడం, లోతెట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిని కచ్చా డ్రైన్స్ తీసి తొలగించడం చేస్తున్నామని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులున్నాయని, తగినన్ని శానిటేషన్ మెటీరియల్స్ సిద్ధం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కమీషనర్ పంచాయతీ రాజ్ కార్యాలయం నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి వెంకట ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారి రాజావుల్లా, విస్తరణ అధికారి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు.....





స్టేట్ బ్యూరోబీ( శుభోదయం న్యూస్)ప్రకృతి వైపరిత్యాల నుంచి రాష్ట్రాన్ని కాపాడమంటూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి గణనాధున్ని వేడుకున్నారు. వినాయకచవితి సందర్భంగా జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో శ్రీనివాసరావుతోటలో జరుగుతున్న వేడుకల్లో ఆమె మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విఘ్నాధిపతి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విరుచుకుపడ్డ ఆకస్మిక వరదల వల్ల లక్షలాదిమంది నిరశ్రాయులయ్యారని వేదన చెందారు.ఉండటానికి గూడు కూడా లేని దుస్థితిలో కట్టుబట్టలతో ఎన్నో కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయని ఇలాంటి పరిస్థితి నుంచి ప్రజల్ని కాపాడమంటూ ఆమె ప్రార్ధన చేసారు. వరద ముంపు నుంచి ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆమె అభిలాషించారు. ఊహించని విపత్తు నుంచి ప్రజల్ని కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అహరహం శ్రమిస్తున్నారని, వారికి మరింత పరిపాలనా శక్తిని ప్రసాదించమని విఘ్నేశ్వరుణ్ణి మాధవి కోరుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించమంటూ గళ్ళా మాధవి ప్రార్ధించారు. పూజా కార్యక్రమంలో కూటమి నేతలు శ్రావణ కుమారి, ఆళ్ళ శిరీష, కసుకుర్తి అరుణ, నంది సరస్వతి, జూపూడి మాధవి, సవరం రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి, సైరా భాను, విమల, సోమి ఉదయ్, బండారు రవీంద్ర, నాజర్ వలి, మెహభూబ్ బాషా, బాలాజీ, దాసరి వెంకటేశ్వర్లు, పసుపులేటి నరసింహారావు, బూషయ్య, వడ్డే సుబ్బారావు, చింతకాయల సాయి, షాంషేర్, కాసులు, నరసింహా రెల్లి, దేవరశెట్టి శ్రీను,బాలకృష్ణ, కమిటీ సభ్యులు సాయి, బాషా, బబ్లు, సలాం, మస్తాన్, అభినయ్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా విద్యుత్ సమస్యలకు పరిష్కారం

### ఏ ఈ ఎలక్ట్రికల్



( శుభోదయం న్యూస్) బిట్రగుంట: కావలి డివిజన్ పరిధిలోని బోగోలు మండలంలో నెలకొని ఉన్న హాలో విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ నాగూర్ వలి తెలిపాడు మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న కరెంటు స్తంభాలు 120 దాకా మార్చాల్సి ఉండగా ఇప్పటికే 80 స్తంభాలు మార్చామన్నారు మండలంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు 50 త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఐదు దాకా కొత్తవి అమర్చడం జరిగిందన్నారు వీర ప్రాంతాలలో దెబ్బతిన్న అల్యూమినియం కేబుల్ 15 కిలోమీటర్ల వరకు మార్చడం జరిగిందని తెలిపారు గ్రామాలలో ఎక్కువగా ఏసీలు వినియోగించడం వేసవికాలంలో అధిక విద్యుత్ వినియోగం వలన కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని కొన్నిచోట్ల విద్యుత్ లైన్లు లూజుగా ఉండడం వలన షార్టేజ్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నిటినీ త్వరలో దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు

## కదిరిలో విఐపి గణేష్ రూటే సపరేటు...

### మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం..



కదిరి, 10 సెప్టెంబర్, (శుభోదయం న్యూస్):పట్టణంలోని 35 వ వార్డు అరుణోదయ కాలనీలో అత్యంత వైభవంగా వినాయక ప్రతిష్ఠించి, అత్యంత వైభవంగా వివిధ సాంప్రదాయ నృత్యాలతో సందడిగా



నిర్వహించుకున్నారు. ప్రతి ఏటా మూడు రోజులపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపడుతారు,ఈ ఏడాది 8అడుగుల మట్టి వినాయకుని ఏనుగులపై నిలబడిన ఆకారంలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరము మట్టి గణపతితో ఈ వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నామని బుధవారం నిమజ్జనం నిర్వహిస్తామని తెలిపారు. ఈ విగ్రహాన్ని తిలకించడానికి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారని తెలిపారు.

## అంకాలమ్మ వీధి లోని ఆకుపాటి నివాసం వద్ద ఉన్న గణపతికి ప్రత్యేక పూజలు, భారీగా అన్నదానం

### 50,116 విరాళం అందించిన గాడి మహేంద్ర



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కందుకూరు రోడ్డు అంకాలమ్మ వీధి నందు కొలువైయున్న గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆకుపాటి రమణయ్య, గాడి మహేంద్ర, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, పలువురు టిడిపి నాయకులు.ఈ సందర్భంగా భక్తులకు కమిటీ సభ్యులు, దాతల సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.50,116 విరాళం అందించిన గాడి మహేంద్రను ను కమిటీ సభ్యులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధమ పూజ అందుకునే విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి చల్లని దీవెనలతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతాంగం, వ్యాపార రంగం అభివృద్ధి చెంది ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, పుప్పాల రామ్మూర్తి, పలువురు టిడిపి నాయకులు, పట్టణ ప్రముఖులు,సరాబు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### గోళ్ళ పద్మజ (సెక్టార్ సూపర్వైజర్)





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం అందించి ఇంటింటా వెలుగులు నింపాలని అంగన్వాడీ పామూరు సెక్టార్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అన్నారు. పట్టణంలోని నాలుగవ సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న పద్మజ మాట్లాడుతూ, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. బాలింతలు సైతం సమతులిత పౌష్టికాహారం తీసుకోవడం వాళ్ళ చంటి బిడ్డలకు తల్లి పాలు సమృద్ధిగా అందుతాయన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని లబ్ధిదారులు రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చాలని పిలుపునిచ్చారు. ఆకుకూరలతో పాటు, బొప్పాయి లాంటి పండ్లు తీసుకోవడం వల్ల కంటిచూపు మెరుగు పడుతోందని, ప్రజలు ఆకుకూరలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తద్వారా వ్యాధులు సోకె అవకాశాలు చాల తక్కువని తెలిపారు. పుట్టిన బిడ్డకు ముర్రు పలు అమృతం తో సమానమని, బాలింతలు పిల్లలను ఆరోగ్యంగా పెంచుకునేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పౌష్టికాహారం పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో లబ్దిదారులైన గర్భిణీలు, బాలింతలతోపాటు అంగన్వాడీ కార్యకర్తలు, షేక్ రమీజాబీ,టీ రామసుబ్బులు,షేక్ రూహి,షేక్ మెహెరాజ్,వాణి,మహిళా పోలీసులు అనూష,గాయత్రీ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పామూరు వ్యాపారులు

### వ్యాపారులను అభినందించిన డాక్టర్ ఉగ్ర నరసింహా రెడ్డి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రకృతి కన్నెర్ర చేసి విజయవాడను వరదల రూపంలో అతలాకుతలం చేసి ఎందరినో కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మారిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయవాడ ప్రజలను ఆదుకునేందుకు ఎందరో దాతలు ముందుకు వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా భారీగా విరాళాలు అందివడం జరుగుతుంది. ఈ క్రమంలో కనిగిరి నియోజకవర్గం పామూరులోని






వ్యాపారస్తులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పట్టణంలోని వ్యాపారులు సుమారు 300 కుటుంబాలకు సరిపడా నిత్యవసరాలను సేకరించి డాక్టర్ ఉగ్ర ద్వారా విజయవాడలోని వరద బాధితులకు అందడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పామూరు వ్యాపారులు గొప్ప మానవత్వం చాటుకున్నారని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఏజెన్సీ వాసు, గాదంశెట్టి శ్రీనివాసులు, తడికమల్ల హరి, కనికచర్ల మణికంఠ, తిరువీధి బాలకృష్ణ, పెసల నరసింహారావు, సరాబు చంద్ర, పలువురు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## మా పూజలు అందుకో విఘ్నేశ్వర, మమ్మల్ని ఆశీర్వదించు లంబోదరా



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని మరియు ఇతర గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యాదవ శ్రీనివాసులు, పామూరు మండల తెలుగుదేశం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధమ పూజ్యునికి ప్రత్యేక పూజలు చేయడం, భారీగా అన్నదానాలు నిర్వహించడం సంతోషకరమని వారన్నారు. ఈ సందర్భంగా స్వామివారి చల్లని దీవెనలతో కనిగిరి ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని, రైతులు వ్యాపారులు, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అమీర్ బాబు, కోటిరెడ్డి, కావేరి రసూల్, గుత్తి మహేష్, ఏం రమణయ్య, గోళ్ళ వీరబాబు, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని ప్రతిష్టించిన నెంటూర్ హనుమాన్ భక్త బృందాన్ని.....



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): మట్టి గణపతులనే వాడాలని గత 20సంవత్సరాల నుండి ప్రచారాన్ని నిర్వహించి మట్టి గణపతులను అందిస్తూ భారీ మట్టి వినాయకులను ప్రతిష్టించిన వారిని కూడ ప్రోత్సాహిస్తుంది శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. అందులో భాగంగా మంగళవారం నాడు వర్గల్ మండల్ నెంటూర్ గ్రామానికి చెందిన హనుమాన్ భక్త బృందం వారు భారీ మట్టి గణపతిని ప్రతిష్టించిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 4సంవత్సరాల నుండి కూడ మట్టి విగ్రహాన్నే ప్రతిష్టించి ఎంతో మందికి వీరు స్ఫూర్తి దాయకంగా నిలిచారన్నారు. పర్యావరణ పరిరక్షణలో అందరు బాగాస్వాములు కావాలని కోరారు. ప్లాస్టరప్ ప్యారీస్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవితం జీవించడానికే... చవడానికి కాదు
## ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం-2024




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): జీవితం అత్యున్నతమైన విలువ కలిగిందని, ఉద్వేగనియంత్రణ కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దని, జీవితం జీవించడానికే... చావడానికి కాదు అని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మరియు తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని నాంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఆత్మహత్యల నివారణపై తెలంగాణ రాష్ట్రస్థాయి సూసైడ్ ప్రివెన్షన్ కాంటెస్ట్-2024 మరియు ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు మానసిక నిర్బంధానికి గురి కాకుండా తమ ఆలోచనలను, మానసిక ఉద్వేగాలను నియంత్రించుకోవాలని,నిరాశ-



నిస్పృహలు ఎదురైనప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని, జీవితంపట్ల ఆసక్తి పెంచుకుంటే ఆత్మవిశ్వాసమే ఆయుధమై విజయానికి పునాదిగా మారుతుందని అన్నారు. పిల్లలలో మానసిక దృఢత్వం పెంపొందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని, సమస్య ఎంత తీవ్రమైన సరే దానికి అనుగుణంగా పరిష్కారం ఏదో ఒక రూపంలో తప్పనిసరిగా ఉంటుందని ఆయన అన్నారు. చావు సమస్యకు పరిష్కారం కాదు అని ఆయన గుర్తు చేశారు. మన సమాజంలో దాదాపు 85 శాతం ఆత్మహత్యలు కేవలం పరువు పోయిందని, లేదా పరువు పోతుందని, అవమానం జరిగిందని లేదా అవమానం జరుగుతుందని భావించే జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు మానసిక అలజడులకు గురి కాకుండా మరియు మానసిక నైపుణ్యాలను బలపర్చుకునేలా పలు అంశాలపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆత్మహత్యల నివారణకు అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డులు అందించారు. ఈ కార్యక్రమం నాంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ భాస్కర్ రెడ్డి నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్-చార్జ్ జయకృష్ణ, సబ్జెక్ట్ నిపుణులు రవి, షాజీయ ఫరత్, జయసుధ, సంగీత, వనజ అశోక్, ఆఫ్రీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆత్మహత్యల నివారణకు హెల్ప్ లైన్ లోగోను ఆవిష్కరించారు. అందులో మానసిక రుగ్మతలకు లోనై వారు ఆత్మహత్య తలంపు తీవ్రస్థాయిలో ఉన్నపుడు ఫోన్ లో సంప్రదించవలసిన వివరాలు మరియు ఫోన్ ద్వారా ఉచిత కౌన్సెలింగ్ సేవలు తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 9440488571 లేదా 040-35717915 నెంబర్లు ప్రతి రోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు అందుబాటులో ఉంటాయని సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ కరీం తెలిపారు.




## గణపతి మండపం వద్ద
## కుంకు అర్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు



కామారెడ్డి జిల్లా(శుభోదయం న్యూస్ ):-శ్రీకృష్ణ పరివార్ కాలని దేవునిపల్లిలో కుంకుమ అర్చనలు గణపతి నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజు శ్రీ కృష్ణ పరివార్ కాలనీ దేవుని పల్లి లో మహిళలు కుంకుమ అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రులల్లో సందర్భంగా ప్రతిరోజు మండపాల వద్ద వివిధ రూపాలలో అలంకరణలో చేపట్టడంతో పాటు పూజా కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాకులు మహిళలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం
### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి శోభారాణి



సాధశివనగర్, (శుభోదయం న్యూస్ ): మండలంలో మార్కల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నందు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి శోభారాణి. మర్కల్ లోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామర్స్, ఎకనామిక్స్, బాటనీ, తెలుగు, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్ లలో అధ్యాపక పోస్ట్ ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపల్ శోభారాని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈనెల 12న గురువారం ఉదయం 10 గంటలకు డెమో ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. అన్ని ఓరిజినల్ సర్టిఫికెట్స్ వెంట తెచ్చుకోవాలని ఆమె తెలిపారు.

## గోల్కొండ కోటను సందర్శన విద్యార్థులు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మొదటి సంవత్సరం విద్యార్థులు హైదరాబాద్‌లోని చారిత్రాత్మక గోల్కొండ కోటను సందర్శించారు. భారతదేశం యొక్క గొప్ప వారసత్వం మరియు చరిత్రపై విద్యార్థుల అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ఈ పర్యటన నిర్వహించనట్టు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు తెలిపారు. నిర్మాణ వైభవానికి మరియు చారిత్రక ప్రాముఖ్యతకు ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోట, భారతదేశపు అద్భుతమైన గతం యొక్క అవశేషాలను చూసేందుకు విద్యార్థులకు ఒక ప్రత్యేక అవకాశాన్ని అందించింది. విద్యార్థులకు కోటను గైడెడ్ టూర్ ఇచ్చారు, అక్కడ వారు కుతుబ్ షాహీ రాజవంశం పాలనలో దాని వ్యూహాత్మక ప్రాముఖ్యత మరియు ప్రాంతం యొక్క చరిత్రను రూపొందించడంలో అది పోషించిన పాత్ర గురించి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో కోటలోని రాజభవనాలు, గంభీరమైన గేట్‌వేలు, ఫిరంగి ఫౌండరీలు మరియు కోట యొక్క ప్రసిద్ధ ధ్వని వ్యవస్థ వంటి ముఖ్య ప్రాంతాల సందర్శనలు ఉన్నాయి. క్లిష్టమైన నీటి సరఫరా వ్యవస్థ మరియు గ్రాండ్ ఫతే దర్వాజాతో సహా ఆ కాలంలోని నిర్మాణ ఆవిష్కరణల పట్ల విద్యార్థులు ప్రత్యేకంగా ఆకర్షితులయ్యారు.సందర్శన సమయంలో, విద్యార్థులకు వాణిజ్యంలో, ముఖ్యంగా వజ్రాలలో కోట యొక్క పాత్ర మరియు దాని గోడలలో భద్రపరచబడిన ప్రఖ్యాత కోహ్-ఇ-నూర్ వజ్రంతో దాని అనుబంధం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్శన ప్రాక్టికల్ లెర్నింగ్ అనుభవాన్ని అందించడమే కాకుండా భారతదేశ సాంస్కృతిక వారసత్వంలో గర్వించదగిన అనుభూతిని కలిగించింది. విద్యార్థులు తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు మరియు ఈ ప్రాంత చరిత్ర గురించి మరింత తెలుసుకోవడానికి ఆసక్తిగా చూపించారు. కళాశాల యాజమాన్యం గోల్కొండ కోట అధికారులకు వారి సహకారం కోసం మరియు ఈ సందర్శనను విద్యార్థులకు చిరస్మరణీయ అభ్యాస అనుభవంగా మార్చినందుకు కృతజ్ఞతలు తెలిపింది. విద్యార్థులతో పాటు సిబ్బంది ప్రొఫెసర్ బి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ జి నటరాజ్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## దోమ మండల కేంద్రంలో
### సిపిఎం మహాసభ



దోమ, (శుభోదయం న్యూస్ ): సిపిఎం దోమ శాఖ మహాసభ సందర్భంగా దోమ మండల కేంద్రంలో సిపిఎం జెండా ఆవిష్కరణ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య ఎగురావెయ్యడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ... ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సిపిఎం మహాసభలు గ్రామ శాఖ నుండి ఆల్ ఇండియా కమిటీ వరకు మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నేడు దోమ మండల శాఖ మహాసభలు నిర్వహించాము. ఈ మహాసభలో మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలవుతున్నాయో, ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతుంగా, ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో ప్రజలను చైతన్యం చేసే ప్రభుత్వంపై చేసే ఉద్యమాల పోరాటాలపై చర్చించడం జరిగింది. భవిష్యత్తులో మండలంలో సిపిఎం పార్టీ బలోపేతానికి నా అవకాశాలపై కూడా ప్రణాళికలు పొందించడం జరిగింది. మండలంలో ఇప్పటికీ అర్హులైన రైతులకు 2 లక్షల రుణమాఫీ కానీ రైతులు అనేకమంది ఉన్నారు వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని. ప్రభుత్వము ఆరు గ్యారెంటీలలో వెంటనే సక్రమంగా అమలు చేయాలని. అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఎకరాకు 20వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఇంటి స్థలాలు, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులైన వారికి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎహ్. సత్యయ్య,మహిపాల్ రెడ్డి,రఘురామ్,సత్యయ్య, చెన్నారెడ్డి,మొగులయ్య,వెంకటయ్య, ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

## దోమ మండల బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుగా గోవర్ధన్...



దోమ, (శుభోదయం న్యూస్):నేడు వికారాబాద్ లో జరిగినటువంటి భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా ఓబీసీ సమావేశంలో ఓబీసీ మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్నఈశ్వరప్ప మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాలలో అత్యధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వ నమోదును చేసి భారతీయ జనతా పార్టీని బూతు స్థాయి నుండి బలోపితం చేసి రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి నుండి అత్యధిక స్థానాలు గెలిచేలా కృషి చేయాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి భాను ప్రకాష్ సహాఇంచార్జి సార కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొప్పి శ్రీహరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాంత కుమార్,కార్యదర్శి కాసుల శ్రీనివాస్,పరిగి అసెంబ్లీ కన్వీనర్ తుప్ప విజయకుమార్ ,అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు వివిధ మండలాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో దోమ మండల ఓబీసీ అధ్యక్షులుగా గోవర్ధన్ ను నియమించడం జరిగింది.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన.....



రామగుండం, సెప్టెంబర్10, (శుభోదయం న్యూస్): స్థానిక 48 డివిజన్ మారుతి నగర్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నీలావతి ఆధ్వర్యంలో గత కొద్ది రోజుల క్రితం 48వ డివిజన్ మారుతి నగర్ లో ఉన్న రోడ్డు,పారిశుధ్యం,వీది దీపాల సమస్యలు పరిష్కరించాలని డివిజన్ ప్రజలతో కలిసి నీలవతి మీడియా పరంగా కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సతీమణి మానాలి ఠాకూర్ వెంటనే డివిజన్ లోని చెత్తను తీసివేయించి, డివిజన్ లో వీది దీపాలను కూడా అమర్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నీలావతి మాట్లాడుతూ 48వ డివిజన్ మారుతి నగర్ లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరగా,అందుకు స్పందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,మానాలి ఠాకూర్ లు డివిజన్ లోని చెత్తను శుభ్రం చేయించడం తోపాటు, వీది దీపాలను అమర్చడం జరిగిందని తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత రోడ్లు కూడా ప్రారంభిస్తామని తెలుపడం జరిగిందన్నారు వారి కృతజ్ఞతగా 48వ డివిజన్ సమస్యలను పరిష్కారం చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చిత్రపటానికి డివిజన్ ప్రజలతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ మారుతి నగర్ వాసులు శారద, మల్లమ్మ, దేవేంద్ర, శశిరేఖ, పుష్ప, భాగ్య, శ్వేత, వజ్రమ్మ, రమణమ్మ,, కోటయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
## మేకల శ్రీధర్ యాదవ్ జన్మదినం సందర్భంగా సేవ కార్యక్రమాలు



రామగుండం, సెప్టెంబర్10, (శుభోదయం న్యూస్) స్థానిక ఎన్టీపీసీ పట్టణం పీకేరామయ్య కాలనీకి చెందిన నిరుపేద మహిళకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు ఆధ్వర్యంలో ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఒక నెలకు



సరిపడ నిత్యావసర వస్తువులు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నూరి నాగరాజు మాట్లాడుతూ " పీకెరామయ్య కాలనీకి చెందిన నిరుపేద మహిళ శివాణి జగత్ కు వారి కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని తెలుసుకొని, ఈరోజు ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నెలకు సరపడ నిత్యావసర వస్తువులు వితరణ చేయడం జరిగినదని, రాబోవు కాలంలో మేకల శ్రీధర్ యాదవ్ ఉన్నత పదవులు అధిరోహించాలని " అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, గుల్లపల్లి రాజ్ కుమార్, యం.డి. ఫారూక్, ముజాహిద్, పుష్పా జగత్, హేమ, సబిత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల పోరాట స్ఫూర్తి దాయక చిట్యాల



గోదావరిఖని టౌన్, సెప్టెంబర్10, (శుభోదయం న్యూస్) : రామగుండం మండలం ఎఫ్ సి ఐ. జి పి కేట్ మడలేశ్వర్ రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ గారి 39వ వర్ధంతి సందర్భంగా జిపి గేట్ ఎఫ్ సి ఐ లో.బహుజన నాయకుల ఆధ్వర్యంలో. చాకలి ఐలమ్మ గారికి ఘన నివాళులు అర్పిస్తూపెద్దపెల్లి జిల్లా టి ఆర్ ఆర్ ఎస్. రాష్ట్ర రజక సంఘం వ్యవస్థాపక. రామగుండం గోదావరిఖని కోర్టు చౌరస్తా.చాకలి ఐలమ్మ విగ్రహ వ్యవస్థాపక నాయకులు. అధ్యక్షులు. పాలడుగుల కనకయ్య మాట్లాడుతూతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,కనబరిచిన తెగువ ప్రస్తుత సమాజానికి మరియు భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తిదాయకం చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటాలు తలుస్తూ స్మరించుకుంటూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్నగర్ మడలేశ్వర రజక సంఘం.గౌరవ అధ్యక్షులు నగునూరు కనకయ్య. రామగుండం కార్పొరేషన్ రజక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి. బొడ్డుపల్లి నారాయణ. మడలేశ్వర రజక సంఘం అధ్యక్షులు. రాపాల మల్లయ్య రజక సంఘం ఉపాధ్యక్షులు పున్నం కుమార్.. కల్వం శీను పోషయ్య గ్రామ పంచాయతీ నాయకులు.ఆడపు రాజేశం కన్నూరి శంకర్. బోట్ల స్వామి. కిష్ట స్వామి. బోట్ల పోషం ఎఫ్సిఐ నాయకులు.కందుల సతీష్ పండ్ల లక్ష్మయ్య షరీఫ్ పాషా సాయి. సతీష్. శ్యామ్. రవి గౌడ్ పెద్దమనుషులు. కార్పొరేషన్ పెద్దమనుషులు. బహుజన నాయకత్వం వహిస్తూ ఈ చాకలి ఐలమ్మ గారి 39 వ వర్ధంతి ఘనంగా కుల సంఘాల పార్టీల నాయకులు రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చిట్యాల చాకలి ఐలమ్మ గారి వర్ధంతి నిర్వహించారు.

## బాపూజీ నగర్‌లోని గోదావరిఖని కా రాజా యూత్ ఏర్పాటు చేసిన...
### వినాయక విగ్రహంతోపాటు పలు విగ్రహాలను దర్శించుకున్న ప్రముఖ బిజినెస్‌మెన్ వేణు మలానీ



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్10, (శుభోదయం న్యూస్) : గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా గోదావరిఖని బాపూజీ నగర్‌లో గోదావరిఖని కా రాజా యూత్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని, అశోక్ నగర్‌లోని లక్ష్మిగణపతి మిత్ర మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహాన్ని, ఎన్టీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ప్రముఖ బిజినెస్‌మెన్ వేణు మలానీ మంగళవారం దర్శించుకొని ప్రత్యేక



పూజలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేణు మలానీ వెంట ప్రవీణ్ రావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్‌తోపాటు గోదావరిఖని కా రాజా యూత్ అధ్యక్షుడు కవ్వంపల్లి వినయ్, యూత్ సభ్యులు పవన్, రాంకిరణ్, రఘు, శ్రీకాంత్, సాయి, అశోక్, హరీష్, శ్రీను, హరీష్ రెడ్డి, రాజేందర్, గోదావరిఖని కా రాజా కమిటీ పెద్దలు,లక్ష్మి గణపతి మండలి నర్సింగ్, భాస్కర్, ప్రవీణ్, మహేందర్ శ్రీనివాస్ రెడ్డి కమిటీ పెద్దలు, ఎన్టీఆర్ నగర్ ఒరిస్సా యూత్ కమిటీ నాయకులు మహిళలు, భక్తులు తదితరులున్నారు.

## ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడిన రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్

### పెద్దపెల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్



రామగుండం, సెప్టెంబర్10, (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ ఆత్మగౌరవానికి ప్రతీక తెగింపుకు నిలువెత్తు నిదర్శనం రజాకారులను విసునూరు దొరలను ఎదిరించి కొట్లాడి ఆత్మగౌరవానికి ప్రతీక ఎగురవేసిన ఆడబిడ్డ వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో అణగారికిన వర్గంగా ఉన్న రజక జాతి అభ్యున్నతి కొరకు ప్రతి ఒక్కరు పని చేయాలని తప్పకుండా రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి




ప్రతి సమస్యను పరిష్కరించి రజకుల పెద్దన్నగా ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ అడిషనల్ డీసీపీ సి.రాజు రజక సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు కార్పొరేటర్ బొంతల రాజేష్ 44వ డివిజన్ కార్పొరేటర్ ముస్తఫా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు కార్పొరేటర్ కలవల శిరీషసంజీవ్ బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారాపు శ్రీనివాస్ రజక సంఘం నాయకులు మామిడి సతీష్ గడ్డం శ్రీనివాస్, జనగామ సాయిలు, వెదిర కొండయ్య బండి లక్ష్మణ్, ఇజ్జగిరి కొమురక్క, దావనపల్లి రాజేశం కరాటే రాజేశం, నగునూరి శంకర్, పూసల లింగమూర్తి గూడేపు రామచందర్, జాలిగపు ఐలయ్య, నడిగట్టు పోచం, స్వరూప, ముక్కెర శ్రీనివాస్, పూసాల కృష్ణ, మామిడి కుమార్, వద్లూరి దేవయ్య, రాగుల రమేష్, వైనాల సతీష్, జాలిగం అశోక్ మాచర్ల రవికాంత్, రామదుగు రాములు, పైడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా రథసారధి గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా మెంబర్షిప్ ప్రభారి ఇంచార్జ్ భాశ్వ లక్ష్మి నర్సయ్యా విచ్చేసినారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, మాజీ శాసనసభ్యులు విజయ పాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూరు రాజశేఖర్ రెడ్డి, మరియు బస్వరాజ్ అడ్వొక్, రాజు నాయిక్, మాజీ జెడ్పీటీసీ సిద్ధయ స్వామి , మారుతిరెడ్డి , నగేష్ యాదవ్ , ప్రశాంత్, సాయిరాం, సంతోష్ రాథోడ్ , రామకృష్ణ , దశరథ్ , రాజశేఖర్ పాటిల్, అనిల్ రెడ్డి , రాజు గౌడ్, మధు జెన్వాడే, మరియు సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి నారాయణఖేడ్ నియోజకవర్గాల రాష్ట్ర జిల్లా నాయకులు పదాధికారులు, అసెంబ్లీ పార్లమెంట్, కన్వీనర్లు, కో -కన్వీనర్లు, మండల మరియు మున్సిపాలిటీ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జులు ,బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): తెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్లకు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. నిజాం రజాకార్ల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో మగ్గిపోయిన బతుకులను బాగు చేయడానికి, బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు ఆమె చేపట్టిన ఉద్యమం అణచివేతను ప్రశ్నించేలా ప్రజలలో చైతన్యం తీసుకుని వచ్చిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో దేశంలోనే అతి పెద్ద కాంస్య



విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు. అదే ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యాన్ని ఆసరాగా చేసుకుని తాను సైతం ముందుకు వెళ్తున్నానని తెలిపారు. ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూ స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని వెల్లడించారు. ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తూ వారి ఆధారభిమానాలతో మరింత సేవ చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటేష్, మాజి సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వి నారాయణ రెడ్డి,పొట్టి నారాయణ రెడ్డి, కృష్ణ,మురళీ,వెంకటేశ్, సత్యా నారాయణ,బాబు, కిషోర్, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే కృష్ణ జన్మదిన వేడుకలు




పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో భారీ ఎత్తున ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క జన్మదిన వేడుకలలో తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి గుమ్మడిదల మండల కాంగ్రెస్ నాయకులు అమీన్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొనడం జరిగింది. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే కృష్ణ మాట్లాడుతూ జిన్నారం మండల ప్రజలకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ప్రతి కార్యకర్తకు అండగా ఉండి తన వంతు సాయం కొనసాగిస్తూ ఎల్లప్పుడూ తన కుటుంబంగా భావిస్తూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేస్తూ తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా కిషన్ మోర్చ కార్యవర్గ సభ్యులు గా పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి



పటాన్చెరు: (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామక పత్రం అందుకున్న జిన్నారం మండల సోలక్ పల్లి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, గుమ్మడిదల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ..యువకుడు మృతి



పాపన్నపేట, (శుభోదయం న్యూస్): పొలం వద్ద విద్యుత్ షాక్ గురై చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొడిచన్ పల్లి గ్రామంలో మంగళవారం వెలుగు చూసింది. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నార్లపల్లి ప్రభు (27) మిషన్ భగీరథ పంపు ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. గత నెల 25న సాయంత్రం పొలం వద్దకు వెళ్లాడు. పొలంలో ఉన్న మోటారును రిపేర్ చేస్తుండగా కరెంట్ షాక్ కు గురయ్యాడు. అక్కడే ఉన్న స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం మెదక్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడి నుండి గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మృతి చెందాడు. తండ్రి ముత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అట్టహాసంగా..అన్నదాన కార్యక్రమం



పాపన్నపేట, (శుభోదయం న్యూస్): గణపయ్య ఉత్సవాలలో భాగంగా మట్టి వినాయకుడిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం పాపన్నపేట లోని అడ్డా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం వద్ద గణేష్ మండపంలో సుమారు 7 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మట్టి గణపయ్య..దయచూడయ్యా స్వామి అని భక్తులు వేడుకున్నారు. కాగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన చోటు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈసందర్బంగా యూత్ సభ్యులు మహేందర్ సింగ్,శంకర్,నరేందర్ సింగ్,విగ్నేష్,రఫీ,నాని తదితరులు పాల్గొన్నారు.

## 6ఫీట్ల గ్రామ కంఠం రోడ్డు కబ్జా చేసిన బిజెపి మండల అధ్యక్షుడు పెద్దేడ్ల నర్సింలు




ఎల్లారెడ్డి (శుభోదయం న్యూస్ ):-మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన, ఎల్లారెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు పెద్దెడ్ల నర్సింలు పొలాలకు వెళ్లే రోడ్డు కబ్జా చేసాడని ఆశమొల్ల సాయిబాబా కలెక్టర్ కు జూలై 13 వ తారీకున పిర్యాధు చేయగా అయన స్పందించి మంగళవారం డిఎల్ పి ఓ సురేందర్, ఎంపీవో ప్రకాష్ ,మల్కాపూర్ సెక్రెటరీ ప్రదీప్ అందరు కలిసి గ్రామ ప్రజల సమక్షంలో ఇంటి పత్రాలు పరిశీలించి, ఇరు పక్షాలను మరియు గ్రామ పెద్దల వివరాలు తెలుసుకుని, చివరికి 6 ఫీట్ల గ్రామ కంఠం రోడ్ కబ్జా కు గురి అయిందని అందరి సమక్షంలో తీర్పును ఇవ్వడం జరిగింది. కావున వెంటనే అక్రమ కబ్జా కట్టడాన్ని కూల్చివేయాలని గ్రామ ప్రజల సమక్షంలో తెలియ చేశారు.

## మురికి కాలువ నిర్మాణానికి ఆటంకంగా ఉన్న బాత్ రూం తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి



ఎల్లారెడ్డి (శుభోదయం న్యూస్ ):-మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీ లో గల గ్రామ కమ్యూనిటీ హాల్ స్థలంలో ఓ వ్యక్తి అక్రమంగా నిర్మించిన బాత్ రూం కాలనీలో చేపడుతున్న మురికి కాలువల నిర్మాణానికి ఆకంటగా ఉందని దానిని తొలగించి స్థానికులకు ఇబ్బందులు లేకుండా మురికి కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని మంగళవారం నాడు మున్సిపల్ కమిషనర్ కు కాలనీవాసులు మూకుమ్మడిగా వెళ్లి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కాలనీలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని చాలా కాలం తర్వాత కాలనీ పరిధిలో మోరీల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని, మోరీల నిర్మాణ పనులకు ఆకంటంగా ఉన్న వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా వారు అక్రమంగా నిర్మించిన వాటికి తొలగించి మోరీల నిర్మాణ పనులను యధావిధిగా చేపట్టాలని, స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. మురికి కాలువలు లేకపోవడంతో గ్రామ కమ్యూనిటీ హాల్ ముందు నీరు నిలిచి అస్తవ్యస్తంగా మారుతుందని, కమ్యూనిటీ హాల్ వెనకాల నుండి మోరి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనివాసులు భూమయ్య,గంగారం, బాల్ రాజ్,పోచయ్య, సాయిలు,రమేష్,రాజు, కిష్టయ్య, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డి:(శుభోదయం న్యూస్ ):-ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసినా వీర వనిత అని కొనియాడారు. భూస్వామ్యులకు వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ ఏ ఎమ్ సి చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబ,విద్యాసాగర్, అల్లం శ్రీను , కాంగ్రెస్ నాయకులు షెకెవత్ అలీ, రఫిక్,మల్లేష్, గఫర్,సతీష్, ప్రకాష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

## బీరు మల్లప్ప కురుమ సంఘం అధ్యక్షుడిగా నోముల ఉపేందర్



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్): కురుమ సంఘం మద్రిగడ్డ బీరు మల్లప్ప అధ్యక్షునిగా నోముల ఉపేందర్ ను మంగళవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కురుమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన నోముల ఉపేందర్ మాట్లాడుతూ.. కురుమ సంఘం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, కురుమ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన కురుమ సంఘ సభ్యులకు పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యదర్శిగా బండి కొమురయ్య, సహాయ కార్యదర్శిగా ఆసర్ల బలరాములు, కోశాధికారిగా కంచర్ల చిన్న నరసయ్య లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగులపల్లి మల్లయ్య, నాగులపల్లి రమేష్, నాగులపల్లి నరసయ్య, నాగులపల్లి బీరప్ప, ఏనుగ బీరుమల్లు, బండి ఐలయ్య,బండి శ్రీశైలం, బండి యాదగిరి, ఆసర్ల మల్లు స్వామి, జోగు మల్లయ్య, చిన్న మహంకాళి, ఆసర్ల శ్రీనివాస్, ఆసర్ల యాదగిరి, ఆసర్ల మత్యగిరి, బండి మల్లయ్య,బండి మధు, బండి మహేష్, కురుమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బునాది గాని కాల్వను పూర్తి చేయకపోతే ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తాం

-సీపీఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్..

### రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..



అడ్డగుడూర్, ( శుభోదయం న్యూస్) : నేడు అడ్డగుడూర్ మండల కేంద్రంలో బునాధిగాని కాల్వ పనులను ప్రారంభించాలని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీపీఎం మోటార్ సైకిల్ యాత్రను సీపీఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్ ప్రారంభించారు..ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం. డి జహంగీర్ దాసరి పాండు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బునాధిగాని కాల్వను కేవలం ఎన్నికల ప్రచారానికి వాడుకుంటున్నారు తప్ప హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం




పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా అందరూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న కూడా కనీసం అసెంబ్లీలో మాట్లాడలేని పరిస్థితి ఉందని అన్నారు. అలాగే సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ అడ్డగుడూర్ ప్రాంత ప్రజలకు బునాధిగాని కాల్వను పూర్తి చేసి గోదావరి జలాలు అందించి సాగునీరు,త్రాగునీరు అందించి ప్రాంత రైతులను ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే లను కోరడం జరిగింది తక్షణమే బునాధిగాని కాల్వను పూర్తి చేసి ప్రాంత ప్రజలకు సాగు నీరు అంధించాలని కోరారు..ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,మండల కార్యదర్శిలు గుండు వెంకట్నర్సు,మదేపురం రాజు,సిర్పంగి రాజు,మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు, చిత్తలూరి మల్లయ్య,శ్రీను,స్వామి తదితరులు పాల్గొన్నారు..

## వనదుర్గమ్మ దర్శనం..పునః ప్రారంభం





పాపన్నపేట,(శుభోదయం న్యూస్ ):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఇటీవల వర్షాలు కురువగా గత ఆదివారం ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. సోమవారం సాయంత్రం వరద నీరు తగ్గడంతో ఆలయాన్ని శుద్ధి చేశారు. మంగళవారం ఉదయం దుర్గమ్మ దర్శనం పునః ప్రారంభమైంది. ఆలయ అర్చకులు పార్థివ శర్మ,నాగరాజు శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల దర్శనానికి ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. కాగా..వనదుర్గా ప్రాజెక్ట్ జలకళని సంతరించుకుంది.

## దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

### దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి




హైదరాబాద్:(శుభోదయం న్యూస్ ): ఈనెల 27న రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు తెలిపారు. మంగళవారం నాడు బోయినపల్లిలోని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం



శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, అరుంధతి హాస్పటల్ చైర్మన్, మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా, దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ముత్యపాగా శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు రాయుడు, రఘురాజు, ప్రవీణ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన బొల్లారం మున్సిపల్ నాయకులు పి.లక్ష్మా రెడ్డి వి.ప్రవీణ్ రెడ్డి




పటాన్చెరు: (శుభోదయం న్యూస్ ):టీ.పీ.సీ.సీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ గారిని పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ కార్మిక నాయకులు పి.లక్ష్మా రెడ్డి మరియు యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి పార్టీ నాయకులతో మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియామకం పట్ల లక్ష్మా రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సాయి, సురేష్ ,ఉమ్మడి జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం



పటాన్చెరు: (శుభోదయం న్యూస్)భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా రథసారధి గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా మెంబర్షిప్ ప్రబారి ఇంచార్జ భాశ్వ లక్ష్మి నర్సయ్యా విచ్చేసీనారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు రాములు యాదవ్, ప్రభాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూరు రాజశేఖర్ రెడ్డి, మరియు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగన్నాథం , కౌన్సిలర్ గాజుల అనిల్, గాజుల నవీన్, ఆందోల్ అధ్యక్షుడు శివచందర్, మాజీ జెడ్పిటిసి భూమయ్య,, ప్రభాస్ కుమార్, మహేందర్, రవికుమార్, కాజా, వివిధ మండలాల కార్యకర్తలు శక్తి కేంద్రాలు ఇన్చార్జులు పాల్గొన్నారు.

## మహాగణపతిని దర్శించుకున్న యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)బొల్లారం మున్సిపాలిటీ యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు మంగళవారం ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రవీణ్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా మహాగణపతిని దర్శించుకుంటున్నట్లు తెలిపారు. మహాగణపతి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యువజన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు....

### అన్నదానం చేసిన సైదాపురం నల్లగుట్ట వీధి ప్రజలు ....




కదిరి, 10 సెప్టెంబర్ , (శుభోదయం న్యూస్): శ్రీ వినాయక చవితి పండుగ సందర్భంగా కదిరి పట్టణంలోని సైదాపురం నల్లగుట్ట వీధిలో 21 అడుగుల వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి వక్రతుండ మహాకార్య కోటి సూర్య సమప్రభ జయ జయ శుభకరఅంటూ నాలుగు రోజుల పాటు నిత్య పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య కు బ్యాండ్ మోతలు, డప్పుల చప్పుళ్లు, డీజే పాటలతో కోలాహలం ఏర్పడింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా సంతోషంతో చిందులేశారు. ముఖ్యంగా నృత్యాలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. రేపు నిమజ్జనం సందర్భంగా ప్రతి సంవత్సరం నాలుగో రోజు అన్నదానం చేయడం అనవాయితీగా జరుగుతుందని అందులో బాగంగా నేడు అన్నదానం చేయడం జరిగిందని ఏటా కంటే ఈ ఏడాది గణపతి విగ్రహం గుర్రాలపై వివిధ రూపాలలో ప్రతిష్టించి అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించామని సైదాపురం నల్లగుట్ట యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రణీత్,భరత్ కుమార్,ఇర్షాద్,దిలీప్ కుమార్, సుదర్శన్,మంజు తేజ, వంశీ, కుమార్,శ్రీకాంత్ మరియు భక్తులు సైదాపురం నల్లగుట్ట వీధి ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నాదేవి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడుగా రాయల



సత్తెనపల్లి, (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా,సత్తెనపల్లి నియోజకవర్గం ఎన్నాదేవి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడిగా రాయల అంకమ్మరావును ఎన్నుకోవడం జరిగిందని జనసేన పార్టీ సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపి పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనలతో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సిద్దంగా ఉన్నామని,జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పారావు నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత వేగం చేస్తామని,కూటమి నాయకులతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ ,పట్టణ,మండల గ్రామీణ స్థాయిలో జనసేన పార్టీని ప్రతిష్టం చేస్తామని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం చక్కని పరిపాలన అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

## కరెంట్ ఆఫీస్ కాలనీ లోని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన యాదాల





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కాలనీలో కొలువైయున్న గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసిపి యువ నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు, పామూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్. ఈ సందర్భంగా గణేష్ కమిటీ నిర్వాహకులు యాదాల నుఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ,నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో..... ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ భీమా నాయక్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ప్రముఖ దేవస్థానం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ ఆఫీస్ కాలనీ లోని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మెంటా



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కాలనీలో కొలువైయున్న గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్టణ టిడిపి యువ నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు మెంటా నరసింహారావు. ఈ సందర్భంగా గణేష్ కమిటీ నిర్వాహకులు మెంటా నరసింహారావుని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టంగుటూరులో గణపతి నవరాత్రో త్సవాల్లో భాగంగా అన్న సంతర్పణ కార్యక్రమం !



టంగుటూరు (శుభోదయం న్యూస్) : గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా టంగుటూరు శివాలయం వీధి యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గణపతి స్వామి వారి అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, టిడిపి పట్టణ అధ్యక్షులు కామని నాగ శ్రీను, అబ్బురి ప్రసాదు, మండల తెలుగు యువత అధ్యక్షులు అబ్బూరి అభిషేక్, కసుకుర్తి శ్రీధర్, మరియు టంగుటూరు మాజీ సర్పంచ్, ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం జయంత్ బాబు,మాజీ ఎంపీపీ చదలవా డ చంద్రశేఖర్,సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్ తదితర పార్టీ శ్రేణులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పడకేసిన పారిశుధ్యం, పట్టించుకోని అధికారులు, పంచాయతీ సిబ్బంది



యాడికి, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో మురుగునీరు , ఎటు చూసిన చెత్తాచెదారం దర్శనం ఇస్తోంది.గత ప్రభుత్వంలో వేసిన కాలువల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని



ప్రజలు వాపోతున్నారు.ప్లానింగ్ ప్రకారం కాలవలు నిర్మించకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో చిన్నారులు, వృద్ధులు చాలా అవస్థలు పడుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు ఉద్యమిస్తున్న తరుణంలో గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారడంపై గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరంతా రోడ్ల మీదికి చేరుతోంది. మురుగు మీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందడంతో పాటు దుర్వాసన వెదజల్లుతుంది. ఇటువంటి పరిస్థితులలో పంచాయతీ పాలకులు గానీ అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోలేదని, ఇటీవల కురిసిన వర్షాలకు తమ బాధలు వర్ణనాతీతమణి, కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పంచాయతీ సిబ్బంది, సర్పంచు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించవలసిందిగా కాలనీవాసులు తెలియజేశారు.

## రామాలయం నిర్మాణానికి రెండు లక్షలు విరాళం ఇచ్చిన ముక్తియార్



తనకల్లు, (శుభోదయం న్యూస్) : తనకల్లు మండలం మల్లిరెడ్డి పల్లి పంచాయతీ గుర్రం బైలు గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీరాములు గుడి కి డాక్టర్ టి ముక్తియార్ భయ్యాజీ రెండు లక్షలు విరాళం ఇవ్వడం జరిగింది. పెద్ద మనసుతో ఇంత పెద్ద మొత్తంలో విరాళం ఇచ్చిన డాక్టర్ ముక్తీయార్ కు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ హిందూ దేశంలో ధర్మ పరిపాలన చేసిన శ్రీరాముడు చాలా గొప్పవాడని ఆయన గుడి నిర్మాణానికి తనవంతు సాయంగా ఈ మొత్తాన్ని అందజేస్తున్నానని ఆయన అన్నారు.

## హర్యానా ఎన్నికల్లో వినేష్ ఫోగట్ కు పోటీగా కెప్టెన్ యోగేష్ బైరాగీ-బీజేపీ రెండో లిస్ట్ రిలీజ్..!






న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ లో అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరుకున్నా బరువు వివాదంతో నిరాశ పరిచిన రెజ్లర్ వినేష్ ఫోగట్ ఇప్పుడు హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అమీతుమీ తేల్చుకోబోతోంది. జులానా సీటు నుంచి ఆమెను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దించింది. ఈ నేపథ్యంలో ఆమెకు పోటీగా బీజేపీ కెప్టెన్ యోగేష్ బైరాగీని రంగంలోకి దింపింది. ఇవాళ బీజేపీ 21 మంది అభ్యర్థులతో హర్యానా ఎన్నికల కోసం తమ రెండో జాబితాను విడుదల చేసింది. హర్యానాలోని జులానా సీటులో వినేష్ ఫోగట్ ను బరిలోకి దింపిన కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇచ్చేందుకు సరైన అభ్యర్థి కోసం వెతుకుతున్న బీజేపీకి కెప్టెన్ యోగేష్ బైరాగీ కనిపించారు. ప్రస్తుతం బీజేపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, బీజేపీ హర్యానా స్పోర్ట్స్ సెల్ కో కన్వీనర్ గా ఉన్న బైరాగీని ఫోగట్ కు సరైన ప్రత్యర్థిగా ఆ పార్టీ భావించింది. దీంతో బైరాగీని సడన్ గా తెరపైకి తెచ్చింది. ఫేస్‌బుక్ ప్రొఫైల్‌లో బైరాగీ తనను తాను మాజీ పైలట్ గా చెప్పుకుంటున్నారు. బీజేపీ ఇవాళ ప్రకటించిన రెండో అభ్యర్థుల జాబితాలో నర్వానా, రోహ్‌తక్ స్థానాల నుంచి మాజీ మంత్రులు క్రిషన్ కుమార్ బేడీ, మనీష్ గ్రోవర్ కు చోటు దక్కింది. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీకి సన్నిహితుడైన పవన్ సైనీని నారైన్‌గర్ స్థానం నుండి బీజేపీ పోటీకి నిలబెట్టింది. సత్పాల్ జాంబాను పుండ్రి సీటు నుంచి బరిలోకి దింపుతోంది. హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీని లాడ్వా స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు. గత వారం 67 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ప్రకటించిన బీజేపీ.. ఇవాళ 21 మందితో రెండో లిస్ట్ విడుదల చేసింది. మిగిలిన పేర్లను కూడా త్వరలోనే ప్రకటిస్తారు.

## 499మందిలో ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు



హైదరాబాద్: స్వాతంత్ర్య భారతదేశంలోనే రైతు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ అతి పెద్ద మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులను నిండా ముంచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణే నాగర్ కర్నూల్ జిల్లా పెంటవెల్లి గ్రామమని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పెంటవెల్లిలో 499మంది రైతులు ఉండగా.. ఏ ఒక్కరికీ రుణమాఫీ కాకపోవటం దారుణమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కేటీఆర్ ట్విటర్‌లో నిప్పులు చెరిగారు. రుణమాఫీ పూర్తిచేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రివి బూటకపు మాటలని చెప్పడానికి ఈ గ్రామమే సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. అంత మంది రైతులు ఉన్న పెంటవెల్లిలో ఒక్కరంటే ఒక్కరికీ మాఫీ కాకపోవడం పచ్చి మోసం కాక మరేమిటంటూ ప్రశ్నలు సంధించారు. గత డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 దాకా డెడ్ లైన్లు పెట్టుకుంటూ వచ్చిన సీఎం ఈ గ్రామ రైతులకు ఎందుకు మాఫీ కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పావుశాతం కూడా రుణమాఫీ చేయకుండా వందశాతం అయిపోయినట్టు సీఎం ఫోజులు కొడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెంట్లవెల్లి రైతులకు రుణమాఫీ చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ మేరకు పెంటవెల్లి గ్రామ రైతులు రుణమాఫీ కాలేదంటూ నిరసన తెలుపుతున్న వార్తాపత్రిక క్లిప్‌ను ట్వీట్‌కు కేటీఆర్ జతచేశారు.

## నలుగురు వ్యోమగాములతో.. నింగిలోకి స్పేస్ఎక్స్ రాకెట్



ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని 'స్పేస్ఎక్స్ ' అంతరిక్ష సంస్థ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. తొలిసారి అంతరిక్షంలో ప్రైవేటు స్పేస్‌వాక్ నిర్వహించేందుకుగానూ.. 'పోలారిస్ డాన్ ' ప్రాజెక్టు కింద నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపింది. ఈ మేరకు ఫ్లోరిడాలో కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ దూసుకెళ్లింది. అంతరిక్షం నుంచి సునీతా విలియమ్స్ మాటామంతి ఈ మొత్తం మిషన్‌కు వ్యాపారవేత్త జేర్డ్ ఇస్సాక్‌మన్ నేతృత్వం వహిస్తున్నారు. అమెరికా ఎయిర్‌ఫోర్స్ మాజీ ఉద్యోగి స్కాట్ కిడ్ దీనికి పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. వారితోపాటు స్పేస్ఎక్స్‌కు చెందిన మిషన్ ఇంజినీర్లు సారా గిల్లి, అన్నా మెనోన్ ఉన్నారు. పోలారిస్ మిషన్‌లో తలపెట్టిన మూడు మానవసహిత యాత్రల్లో ఇది మొదటిది. ఈ ప్రాజెక్టులో మొత్తం స్పేస్ఎక్స్ పరికరాలనే వినియోగిస్తారు.

## ప్రకాశం బ్యారేజ్ పై కుట్రలు చేసింది.. లోకేష్ సన్నిహితులే



ప్రకాశం బ్యారేజ్ పై కుట్రలు చేసింది.. లోకేష్ సన్నిహితులు, టీడీపీకి చెందిన వారనని ఆరోపణలు చేశారు అంబటి రాంబాబు. బుడమేరు, కృష్ణానది వరదలను వైసీపీ నేతలపై కక్ష తీర్చుకోవటానికి చంద్రబాబు ఉపయోగించటం దురదృష్టకరమని ఆగ్రహించారు. ప్రకాశం బ్యారేజ్ ను 3 బోట్లు ఢీకొన్న ఘటనకు వైసీపీ కుట్ర కారణమని చంద్రబాబు అపవాదు వేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో లేనంత వరద వల్ల ఎగువ నుంచి ప్రవాహం తో వందల బోట్లు కొట్టుకు వచ్చాయని తెలిపారు. దిగువకు చిన్న బోట్లు బ్యారేజ్ నుంచి కిందకి కొట్టుకు పోతే పెద్దగా ఉన్న 3 బోట్లు మాత్రం బ్యారేజ్ దగ్గర చిక్కుకు పోయాయని పేర్కొన్నారు. పోలీసులు ఈ కేసులో అరెస్ట్ చేసిన కొమటి రాము టీడీపీ ఎన్నారై విభాగానికి చెందిన కోమటి జయరాం బంధువు అన్నారు. లోకేష్ తో ఫోటో దిగిన ఉషాద్రి కూడా వైసీపీ నేతగా చెబుతున్నారని ఆగ్రహించారు. నందిగామ సురేష్, తలశిల రఘురాం మీద మళ్ళీ కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు జగన్ కు సన్నిహితంగా ఉండే వారిని అరెస్ట్ చేయాలని చంద్రబాబు చేసే చౌక బారు ఎత్తుగడలతో మీరే భ్రష్టు పడతారని హెచ్చరించారు.

## ఏలేరు వరద ముంపుపై అధికారులతో డిప్యూటీ సీఎం టెలికాన్ఫరెన్స్..



**అమరావతి,:** ఏలేరు వరద ముంపుపై అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలేరు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను కోరారు. రైతులకు భరోసా కల్పించండి.. వైద్య సేవలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని తెలిపారు. ఏలేరు వరద ముంపు ప్రభావితమైన 21 మండలాల్లోని 152 గ్రామాల్లో సహాయక చర్యలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. దెబ్బ తిన్న రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. అలాగే.. ప్రాణ నష్టం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులకు వివరించారు. మరోవైపు.. నిన్న కాకినాడ జిల్లా గొల్లప్రోలు ముంపు ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఏలేరు వరద ముంపు కారణంగా గొల్లప్రోలులో నీట మునిగిన జగనన్న కాలనీ, పంట పొలాలను పరిశీలించారు. ముఖ్యంగా ఏలేరుకు దిగువన గల సుద్దగడ్డవాగుకు వరద పోటెత్తడంతో స్థానిక కాలనీలు అన్నీ నీటిలో మునిగిపోయాయి. పడవలో వెళ్లి ముంపు ప్రాంతాలను పవన్ పరిశీలించారు. సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని పవన్ కల్యాణ్ స్థానికులకు హామీ ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నామన్నారు.

# నిప్పులు చిమ్మే డ్రాగన్ డ్రోన్

## ఉక్రెయిన్ అమ్ములపొదిలో కొత్త అస్త్రం

తమ భూభాగాన్ని దురాక్రమించిన రష్యా సైన్యంతో నెలల తరబడి అలుపెరగక పోరాడుతున్న ఉక్రెయిన్ బలగాల చేతికి కొత్త అస్త్రమొచ్చింది. రష్యా స్థావరాలపై భారీ స్థాయిలో మంటలు చిమ్ముతూ, పొగ వెదజల్లే కొత్త తరహా డ్రోన్‌ను ఉక్రెయిన్ యుద్ధరంగంలోకి దింపింది. అటవీప్రాంతాల్లో నక్కిన రష్యా సైనికులు, వారి యుద్ధట్యాంకులపైకి బుల్లి డ్రోన్లు ఏకధాటిగా నిప్పులు వెదజల్లుతున్న వీడియోను ఉక్రెయిన్ రక్షణ శాఖ 'ఎక్స్'లో విడుదలచేయడంతో ఈ డ్రోన్‌ల సంగతి అందరికీ తెల్సింది. రణరీతులను మార్చేస్తున్న అధునాతన డ్రాగన్ డ్రోన్ గురించి అంతటా చర్చమొదలైంది.

### ఏమిటీ డ్రాగన్ డ్రోన్

చైనాలో జానపథ గాథల్లో డ్రాగన్ పేరు ప్రఖ్యాతిగాంచింది. నిప్పులు కక్కుతూ ఆకాశంలో చక్కర్లు కొట్టే డ్రాగన్ గురించి అందరికీ తెలుసు. అచ్చం అలాగే నిప్పులను వెదజల్లుతూ ఆకాశంలో దూసుపోతుంది కాబట్టే ఈ డ్రోన్‌కు డ్రాగన్ అని పేరు పెట్టారు. సంప్రదాయక డ్రోన్లకు భిన్నంగా పనిచేస్తున్న ఈ డ్రోన్లతో రష్యా బలగాలకు నష్టం పెద్దగా ఉంటుందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.

ఈ డ్రోన్ ప్రత్యేకత ఏంటి


థర్మైట్ ఈ డ్రోన్‌లో ఉన్న ఏకైక ఆయుధం. అత్యధికంగా మండే స్వభావమున్న ఖనిజాన్ని, అల్యూమినియం, ఐరన్ ఆక్సైడ్ పొడి, ఇంకొంచెం ఇనుప రజను మిశ్రమాన్ని మందుగుండుగా వాడతారు. అయితే మిగతా డ్రోన్లలాగా ఇది పేలే బాంబును లక్ష్యంగాపైకి జారవిడచదు. తనలోని మిశ్రమాన్ని మండించి తద్వారా విడుదలయ్యే మంటను కొంచెం కొంచెంగా అలా దారి పొడవునా వెదజల్లుకుంటూ పోతుంది. ఊపిరి ఆడకుండా దట్టమైన పొగను సైతం వెదజల్లుతుంది. ద్రవరూపంలోకి వారిన ఖనిజం మండుతూ ఏకంగా 4,000 డిగ్రీ ఫారన్‌హీట్ వేడిని పుట్టిస్తుంది. ఇంతటి వేడి శత్రు స్థావరాలను కాల్చేస్తుంది. ఈ ద్రవఖనిజం మీద పడితే మిలటరీ గ్రేడ్ ఆయుధాలు ఏవైనా కరిగిపోతాయి. సముద్రతీర ప్రాంతాల్లో నీటి అడుగున నక్కిన శత్రువుల ఆయుధాలను ఇది కాల్చేస్తుంది. ఎందుకంటే ఇది నీటిలో కూడా మండగలదు. ఇది మీద పడితే సైనికుల శరీరం, ఎముకలు కాలిపోతాయి. మరణం దాదాపు తథ్యం. ఒకవేళ తృటిలో తప్పించుకున్నా మానసిక సమస్యలు ఎదుర్కొంటారు.

ఒక్క దెబ్బకు రెండు పిట్టలు

థర్మైట్ ఆయుధంతోపాటు అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యంపైకి దూసుకెళ్లడం ఈ డ్రాగన్ డ్రోన్ ప్రత్యేకత. సంప్రదాయక రక్షణ ఉత్పత్తులతో పోలిస్తే ఇది అత్యంత ప్రమాదకరమైందని బ్రిటన్‌లోని యుద్ధవ్యతిరేక దౌత్య సంస్థ 'యాక్షన్ ఆన్ ఆర్మ్‌డ్ వయలెన్స్' పేర్కొంది. దాడి చేయడంతో పాటు నిఘా పనులూ ఇవి ఒకే సమయంలో పూర్తిచేయగలవు. ఎందుకంటే వీటికి స్పష్టమైన కెమెరాలను బిగించారు. యుద్ధట్యాంక్, సైనికుడు, మరేదైనా స్థావరం.. ఇలా శత్రువుకు సంబంధించిన దేనిపై దాడి చేస్తుందో కెమెరాలో ఉక్రెయిన్ బలగాలు స్పష్టంగా చూడొచ్చు.


అంకుర సంస్థ చేతిలో..

ఈ డ్రాగన్ డ్రోన్‌ను ఉక్రెయిన్‌లోని స్టార్టప్ సంస్థ 'స్టీల్ హార్నెట్స్'




తయారుచేసినట్లు తెలుస్తోంది. ఈ కంపెనీ తయారుచేసిన శక్తివంతమైన థర్మైట్ సాయంతో 4 మిల్లీమీటర్ల మందమైన లోహ ఉపరితలానికి సైతం కేవలం 10 సెకన్లలో రంధ్రం పడుతుందని తెలుస్తోంది. యుద్ధం మొదలైననాటి నుంచి ఉక్రెయిన్‌కు అన్ని రకాల ఆయుధాలు అందిస్తూ అమెరికా ఆదుకుంటోంది. అమెరికా తన అమ్ములపొదిలోని థర్మైట్ గ్రనేడ్లను ఉక్రెయిన్‌కు ఇస్తోందా లేదా అనేది తెలియాల్సి ఉంది. అమెరికా ఇస్తేగనక రష్యా సైతం ఇలాంటి ఆయుధాలనే ప్రయోగించడం ఖాయం.


# జిల్లాలవారీ వర్గీకరణ సరైన నిర్ణయం!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల్లోని మొత్తం 59 ఉపకులాలకు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన 15శాతం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన జిల్లాల వారీగా వర్గీకరణ చేయడమే సరైనది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారన్న ఖ్యాతి ఉన్నది. ఈ సామాజిక సంస్కరణ కోణంలోనే ఎస్సీల్లోని అసమానతలను తొలగించాలంటే ఎస్సీ రిజర్వేషన్లను జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేయడమే మార్గమని చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ముప్పై ఏళ్ళ పాటు చేసిన ఎన్నో పోరాటాల తర్వాత, భారత ప్రధాని మోదీ హామీతో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ సుప్రీంకోర్టులో వేగంగా ముందుకు కదిలింది. ఇదే సమయంలో మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు తెలుగుదేశం పార్టీ అధినేతగా మాజీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అందువల్లనే మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాదిగలు 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో వాడవాడలా ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించారు. ఎన్డీఏ గెలుపే మాదిగల గెలుపుని నినదించారు. ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అఖండ మెజారిటీతో విజయం సాధించింది. మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి స్థాయిలో పునరుద్ఘాటించారు. ఎట్టకేలకు 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడ్ ఆధ్వర్యంలోని ఏడుగురు సభ్యులు గల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని ఒక చారిత్రాత్మక తీర్పును వెల్లడించింది. ఈ తీర్పు వెలువడిన నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రీశైలంలో ఏర్పాటు చేయబడిన సభలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, జిల్లాల వారీగా వర్గీకరణ చేసి ఎస్సీలోని అన్ని ఉపకులాలకు సమన్యాయం చేస్తామని, గతంలోనే ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ ఉపకులాలకు సామాజిక న్యాయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అంటూ సుప్రీంకోర్టు తీర్పుపై సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత జరిగిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ చేస్తామని తీర్మానం చేశారు. ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమరావతిలో జరిగిన సభలో కూడా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. అయితే జిల్లాల యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడంతో అనంతపురం జిల్లా మాదిగలు సంబరపడిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మాదిగలు అత్యధికంగా జనాభా కలిగిన జిల్లా అనంతపురం జిల్లా. అందువల్ల ఈ జిల్లాలో పేదరికం, వెనుకబాటుతనం, నిరుద్యోగిత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో మాదిగలకు దాదాపు 12 శాతం రిజర్వేషన్లు రావడానికి అవకాశం ఉందని, మా బతుకులు బాగుపడిపోతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీల జనాభా 16శాతం. అందులో మాలలు 7.5శాతం, మాదిగలు 6.5శాతం, రెల్లి, ఇతర ఉపకులాలు 2శాతం జనాభా కలిగి ఉన్నాయి. ఇందులో వర్గీకరణ కోరుతున్న కులాల జనాభా 9.5శాతం, వర్గీకరణను వ్యతిరేకిస్తున్న మాలల జనాభా 8.5శాతం మాత్రమే, అంతిమంగా ఎస్సీ వర్గీకరణ కోరుకుంటున్న కులాల జనాభానే 1 శాతం ఎక్కువ ఉంది. తెలుగుదేశం పార్టీ ఆది నుండి మాదిగ సమాజానికి అండగా నిలుస్తూనే ఉంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాదిగ సామాజికవర్గానికి చెందిన మహేంద్రనాథ్‌ను ఆర్థికశాఖ మంత్రిగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. అదేవిధంగా ఇదే తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం రాష్ట్ర హోం మంత్రిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనిత పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేకంగా ఎస్సీల విద్యాభివృద్ధి కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, అంబేద్కర్ విదేశీ విద్యా పథకం లాంటి 27 పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. మాదిగల అభ్యున్నతి పట్ల తెలుగుదేశం పార్టీకి సానుకూల దృక్పథం ఉండడం వల్లనే ఈనాడు సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానిస్తూ విద్య, ఉద్యోగ రంగాల్లో వర్గీకరణ చేయడానికి ముందుకు వచ్చింది. ఈ మేరకు జిల్లాల యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న చంద్రబాబునాయుడు నిర్ణయాన్ని మాదిగ, ఉపకులాలు వేనోళ్ల కొనియాడుతున్నాయి.

# తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయా.. బీఆర్ఎస్ నేతల మాటల్లో నిజమెంత




తెలంగాణలో త్వరలోనే పది శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు వస్తాయని.. తమ పార్టీ విజయం సాధిస్తుందంటూ సోమవారం నుంచి బీఆర్ఎస్ నేతలు ప్రచారం ప్రారంభించారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని.. దీంతో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సింగిల్ జడ్జ్ ఇచ్చిన తీర్పు తర్వాత తెలంగాణలో ఉప ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ మాత్రం హైకోర్టు తీర్పుపై ఆచితూచి వ్యవహరిస్తోంది. న్యాయస్థానం తీర్పును గౌరవిస్తున్నామంటూనే.. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ తుది నిర్ణయం తీసుకుంటారని చెబుతోంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు తీర్పు తర్వాత స్పీకర్ నిర్ణయం ఎలా ఉండబోతుందనేది ఆసక్తిగా మారింది. అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా.. లేకుండా డివిజన్ బెంచ్‌ను ఆశ్రయిస్తారా అనే విషయంలోనూ స్పష్టత రావాల్సి ఉంది.

### కష్టం.. నష్టం..

### అనర్హత వేటు పడుతుందా..

హైకోర్టు తీర్పు తర్వాత ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. పీఏసీ ఛైర్మన్ విషయంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయం రాజకీయ వివాదానికి కారణమైంది. వాస్తవానికి పీఏసీ ఛైర్మన్ పదవిని ప్రతిపక్ష పార్టీ ప్రతిపాదించిన నాయకుడికి ఇవ్వడం సంప్రదాయంగా వస్తోంది. అయితే బీఆర్ఎస్ నుంచి గెలిచిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా నియమిస్తూ స్పీకర్ కార్యాలయం నిర్ణయం తీసుకుంది. ఇటీవల అరికెపూడి గాంధీ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనను పీఏసీ ఛైర్మన్‌గా ప్రకటించడం ద్వారా అరికెపూడి గాంధీని ఇప్పటికీ స్పీకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే గుర్తిస్తున్నారా అనే అనుమానం కలుగుతోంది. ఒకవేళ పీఏసీ ఛైర్మన్ విషయంలో అరికెపూడి గాంధీని సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గుర్తిస్తే.. మిగతా తొమ్మిదిమంది ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇదే నిర్ణయం తీసుకునే అవకాశం లేకపోలేదు.

### ఉత్తరాంధ్రలో కుంభవృష్టి

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న బీఆర్ఎస్ పిటిషన్‌పై స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి ముందు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల అభిప్రాయాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఎమ్మెల్యేల అభిప్రాయం తెలుసుకున్న తర్వాత వాళ్లను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే పరిగణిస్తున్నట్లు స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా.. లేదంటే అనర్హత వేటు వేస్తారా అనేది కీలకం కానుంది. అనర్హత వేటువేస్తే తెలంగాణలో ఉప ఎన్నికలు రావడానికి అవకాశం ఉంటుంది. లేదంటే మాత్రం ఉప ఎన్నికలకు అవకాశం ఉండదు. హైకోర్టు తీర్పుపై స్పీకర్ లేదా.. స్పీకర్ కార్యాలయం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయిస్తుందా.. లేదంటే నాలుగు వారాల్లోపు స్పీకర్ నిర్ణయాలన్ని వెలువరిస్తారా అనేది తెలియాల్సి ఉంది.